తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
గురువారం
26 ఫిబ్రవరి 2026
పేజీలు : 8
Follow :

## ఏసీబీ తనిఖీలలో చిక్కిన పెద్దపల్లి మండల వ్యవసాయ అధికారి అలివేణి

# సస్పెన్షన్

### కలెక్టర్ కోయ శ్రీ హర్ష



పెద్దపల్లి,ఫిబ్రవరి 25 (జనంసాక్షి) ఏసీబీ తనిఖీల్లో చిక్కిన పెద్దపల్లి మండల వ్యవసాయ అధికారి కే.అలివేణి ను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు.పెద్దపల్లి మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో జరుగుతున్న అవకతవకల గురించి సమాచారం అందుకున్న ఏసీబీ శాఖ ఫిబ్రవరి 24న ఆకస్మిక తనిఖీలు నిర్వహించిందని, ఆ తనీఖీలలో పట్టుబడిన పెద్దపల్లి మండల వ్యవసాయ అధికారి కే. అలీవేణి ను సస్పెండ్ చేస్తున్నామని,మండల వ్యవసాయ అధికారి పై క్రమశిక్షణ చర్యలు విచారణ ముగిసే వరకు ఈ సస్పెన్షన్ కొనసాగుతుందని, సస్పెన్షన్ కాలంలో అనుమతి లేకుండా హెడ్ క్వార్టర్ వదిలి వెళ్ళడానికి వీలు లేదని ఆ ఉత్తర్వులలో కలెక్టర్ పేర్కొన్నారు.



## గోదావరి పుష్కరాల ఏర్పాట్లకు కట్టుదిట్టమైన

# ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

### 2027 గోదావరి నది పుష్కరాల ఏర్పాట్ల పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి,ఫిబ్రవరి 25(జనంసాక్షి) :**

గోదావరి పుష్కరాల ఏర్పాట్లకు కట్టుదిట్టమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో 2027 గోదావరి నది పుష్కరాల ఏర్పాట్ల పై ఇ.వై టీం నిశాంత్‌లి, సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ 2027 జూన్ 26 నుంచి 2027 జూలై 7 వరకు గోదావరి నదికి 12 సంవత్సరాలకు ఒకసారి వచ్చే మహా పుష్కరాలు జరుగుతాయని, దీనికి సంబంధించి మన జిల్లాలో భక్తులు పుణ్యస్నానాలు చేసేందుకు అవసరమైన ఘాట్ నిర్మాణం, రోడ్డు విస్తరణ, లైటింగ్, ఇతర ఏర్పాట్లు,ఆలయాల అభివృద్ధి కు ప్రతిపాదనలు తయారు చేసి వీలైనంత త్వరగా సమర్పించాలని కలెక్టర్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో డీసీపీ రాంరెడ్డి ,ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్ సుప్రియ,డి. పి.ఓ. వీర బుచయ్య,గోదావరిఖని ఏ.సి. పి.రమేష్,ఈఈ ఆర్ అండ్ బి భావ్ సింగ్, ఈఈ మిషన్ భగీరథ ఇంట్రా శ్రీనివాస్,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ మొదటి రోజు పరీక్ష ప్రశాంతం

**- ఇంటర్మీడియట్ జిల్లా అధికారి డి .కల్పన**

**- ఇంటర్ మొదటి సంవత్సరం తెలుగు /ఉర్దూ/హిందీ పరీక్షకు (97%) మంది విద్యార్థులు హాజరు**



**పెద్దపల్లి,ఫిబ్రవరి 25(జనంసాక్షి) :**

జిల్లాలో ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు మొదటి రోజు బుధవారం ప్రశాంతంగా జరిగాయని ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన ఒక ప్రకటనలో తెలిపారు.మొదటి రోజు ఇంటర్ మొదటి సంవత్సరం తెలుగు, హిందీ, ఉర్దూ భాష పరీక్షలు జరిగాయని,ఈ పరీక్షకు (5419) మంది హాజరు కావాల్సి ఉండగా, (5271)మంది హాజరు కాగా,(148) మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని, తొలి రోజు 97 శాతం హాజరు నమోదు కావడం జరిగిందని, మొదటి రోజు పరీక్ష ప్రశాంతంగా జరిగిందని ఇంటర్మీడియేట్ జిల్లా అధికారి కల్పన ఆ ప్రకటనలో తెలిపారు.

## మురికి నీరు తాగేదెలా.?

**○ మండల కేంద్రంలో కలుషిత నీటి సరఫరా**

**○ అనారోగ్యాల బారిన పడుతున్న ప్రజలు**



**కోనరావుపేట(జనంసాక్షి):**

కోనరావుపేట మండల కేంద్రంలో పారిశుద్ధ్యత లోపం కళ్ళకు కట్టినట్టుగా కనిపిస్తోంది. గ్రామంలో మంచినీరు సరఫరా చేయడానికి మూడు వాటర్ ట్యాంకులు నిర్మించారు. వాటిని రోజుల తరబడి శుభ్రం చేయకపోవడంతో, ట్యాంకులకు వచ్చే పైపులు లీకై అందులో డ్రైనేజీ నీళ్లు కలవడంతో పూర్తిగా అపరిశుభ్రమైన నీరు నల్లాల ద్వారా ఇళ్లలోకి సరఫరా అవుతోంది. దీంతో జనాలు అనారోగ్యం బారిన పడుతున్నామని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాబట్టి ఈ విషయమై పాలకవర్గం వెంటనే దృష్టిపెట్టి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## కోతుల దాడిలో వృద్దురాలికి

# తీవ్ర గాయాలు

**శంకరపట్నం ఫిబ్రవరి 25 (జనంసాక్షి):**



శంకరపట్నం మండలం తాడికల్ గ్రామానికి చెందిన జనగం కనకవ్వ తన ఇంటి ఆవరణలో పనిచేస్తుండగా కోతుల మంద ఒక్కసారిగా వచ్చి మీద పడి దాడి చేశాయి. ఈ ఘటనలో కనకవ్వ కాలుకు తీవ్ర గాయం కాగా, ఎడమ చేయి వేలిభాగానికి కూడా కరిచాయి. అది చూసిన స్థానికులు 108కి ఫోన్ చేయడంతో 108 సిబ్బంది ఈఎంటి గూడూరి సతీష్ రెడ్డి, పైలట్ గోపి సంఘటన స్థలానికి హుటాహుటిన చేరుకొని కనకవ్వకు ప్రథమ చికిత్స అందిస్తూ కరీంనగర్ ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించారు.

# పేద ప్రజల అభ్యున్నతికి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుంది

### రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్





**వేములవాడ రూరల్, ఫిబ్రవరి 25 (జనంసాక్షి)**

పేద ప్రజల అభ్యున్నతికి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. వేములవాడ రూరల్ మండలంలోని గ్రామాలలో బుధవారం ఆయన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. వేములవాడ రూరల్ మండలం వట్టెంల గ్రామంలో ఓపెన్ జిమ్,26 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం,20 లక్షలతో నూతన గ్రామ పంచాయతీ బిల్డింగ్,10 లక్షలతో మహిళా సమైక్య భవన నిర్మాణం, నమిలిగుండు పల్లి ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్,12 లక్షలతో అంగన్వాడీ భవన నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వ విప్ శంకుస్థాపన చేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి పేద కుటుంబానికి అండగా నిలుస్తున్నాయన్నారు.వట్టెంల గ్రామానికి ఇప్పటి వరకు వివిధ అబివృద్ధి పనులకు సుమారు 2 కోట్లు నిధులు మంజూరు అయ్యాయని తెలిపారు. వట్టెంల చెక్కపల్లి రోడ్డు సకాలంలో పూర్తి చేయాలని అధికారులు ఆదేశించారు. రోడ్డుకు ఇరు వైపులా సైడ్ డ్రైనేజీల నిర్మాణం చేపడతామని, జంక్షన్ అభివృద్ధికి కృషి చేస్తా మన్నారు. మహిళలు సాధికారత సాధించే వరకు ప్రజా ప్రభుత్వం ఆడబిడ్డలకు అండగా ఉంటుందన్నారు. మహిళలు ఆర్థికంగా వ్యాపార రంగంలో నిలదొక్కుకునేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్యలు తీసుకుంటున్నారని అందులో భాగంగా కోటి మంది మహిళలను కోటీశ్వరులు గా చేయాలని సంకల్పించారన్నారు. ప్రస్తుత ప్రజా ప్రభుత్వంలో మహిళా సంఘాలపై ప్రత్యేక దృష్టి సారించామని, ఇప్పటి వరకు మూడు సార్లు మహిళా సంఘాలు చెల్లించిన వడ్డీ మొత్తాన్ని వారి ఖాతాల్లో జమ చేశామని వెల్లడించారు. మహిళల సాధికారత కోసం మహాలక్ష్మి పథకం కింద ఉచిత బస్సు ప్రయాణం, గృహలక్ష్మి పథకం ద్వారా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి 5 లక్షల ఆర్థిక సహాయం,500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ అందించే పథకం వంటి కార్యక్రమాలు ప్రజలకు ఉపశమనం కలిగిస్తున్నాయని పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# యువత మద్యం మత్తుకు బానిస

## మండల పరిధిలో పుట్టగొడుగుల బెల్ట్ షాపులు

## అటువైపు కన్నెత్తి చూడని అధికారులు

**గంభీరావుపేట ఫిబ్రవరి 25 (జనం సాక్షి):**రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల పరిధిలోని గ్రామాల్లో మద్యం ఏరులై పారుతోంది. అధికారుల అలసత్వంతో మద్యం మాఫియా గల్లీకో బెల్ట్ షాపు ఏర్పాటు చేస్తూ అందినకాడికి దండుకుంటున్నది. నివాస గృహాలు, చిన్న చిన్న కిరాణా షాపుల్లోనూ కావలసినంత మద్యం దొరుకుతుండడంతో వైన్, షాపుల్లో సమయం ప్రకారం మద్యం లభ్యమవుతుండగా బెల్టు షాపుల్లో 24 గంటలు అందుబాటులో ఉంటున్నది. ఎప్పుడంటే అప్పుడు.. ఏ బ్రాండ్ అంటే ఆ బ్రాండ్ ఇండ్లలోనే లభిస్తున్నది. కిలోమీటర్ల మేర దూరంలోని వైన్ షాపులకు వెళ్లాల్సిన అవసరం లేకుండానే ఐదో, పదో ఎక్కువిస్తే ఇంటి పక్కనే మద్యం దొరుకుతున్నది. వైన్ షాపుల నిర్వాహకులు ఇష్టారీతిగా వ్యవహరిస్తున్నారు. ఒక్కో వైన్ షాపు పరిధిలో కనీసం 30 చొప్పున బెల్టు షాపులు అనుబంధంగా పని చేస్తున్నాయి. తమ టార్గెట్లు చేరుకునేందుకు బెల్టు షాపులను ఏర్పాటు చేయిస్తూ, అక్రమంగా మద్యం అమ్మకాలు సాగించేలా వైన్‌షాపుల నిర్వా హకులే ప్రోత్సహిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి,




### మద్యం మత్తులో యువత.

ఎక్కడ కావాలంటే అక్కడ ఎప్పుడంటే అప్పుడు విచ్చలవిడిగా మద్యం దొరుకుతుండడంతో యువత మొత్తం మద్యానికి బానిస అవుతున్నారు, దీని మూలంగా నిరుపేద కుటుంబాలు అనేక సమస్యలతో రోడ్డున పడుతున్నాయి 18 నుండి 35 సంవత్సరాల వయసు వారు యువత ఎక్కువ మద్యం సేవించడం వల్ల ఆక్సిడెంట్లకు గురై వారి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి మద్యం అమ్మకాలు లేకుండా ఆదర్శం గ్రామాలుగా ఉండవలసిన గ్రామాలు మద్యం మత్తులో కూడు కపోతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు దీన్ని అరికట్టవలసిన అధికారులే చూసి చూడనట్టు పోతున్నారు అంటూ విమర్శలు వస్తున్నాయి

## మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

### సి,ఐ,టి,యు, నాయకులు మూషం రమేష్, కోడం రమణ

### మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం



**సిరిసిల్ల టౌన్ ఫిబ్రవరి 25( జనం సాక్షి)**మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సిఐటీయు ఆధ్వర్యంలో సిరిసిల్ల మున్సిపల్ ముందు మున్సిపల్ కార్మికులు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు మూషం రమేష్, కోడం రమణలు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు ఎన్నో ఏళ్లుగా మునిసిపల్ కు సేవలు అందిస్తున్నారని, గత కొంతకాలంగా మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సమ్మెలు, నిరసనలు చేపట్టినా మున్సిపల్ కమిషనర్ పట్టించుకోవడం లేదన్నారు. ఎంతోమంది కార్మికులు చనిపోయారని, రిటైర్మెంట్ అయ్యారని, వారి కుటుంబాల నుంచి ఒకరికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరడం కూడా జరుగుతుందన్నారు. ఇప్పటికైనా వారి కుటుంబాల సభ్యులకు ఉద్యోగ అవకాశం కల్పించాలన్నారు. పి,ఎఫ్ సమస్యను పరిష్కరించి ఈ,ఎస్,ఐ కార్డులు కార్మికులకు అందించాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ ముందు బైఠాయించిన కార్మికులకు కమిషనర్ ఖదీర్ పాష వారం రోజుల్లోగా సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో ధర్నాను విరమించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కాసారపు శంకర్ , సిరిసిల్ల మున్సిపల్ అధ్యక్షులు ఏల్పుల లక్ష్మి , యశోద , నరేష్ , శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### వాహనదారులకు రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ పై అవగాహన



**బోధన్, ఫిబ్రవరి 25 ( జనంసాక్షి ) :** బోధన్ పట్టణ శివారులోని బాబా గార్డెన్ వద్ద గురువారం పట్టణ సీఐ వెంకటనారాయణ జిల్లా సిపి సాయి చైతన్య ఆదేశాల మేరకు వాహనదారులకు రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ పై అవగాహన కల్పించారు. ట్రాఫిక్ అవగాహనలో భాగంగా ఆరైవ్-అలైవ్ లో భాగంగా కారు నడిపే వారికి సీటు బెల్ట్ గురించి వివరించడం జరిగింది. ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ వేగాన్ని అదుపులో ఉంచుకోవాలని ఆయన సూచించారు. అతివేగం వల్ల జరిగే అనర్థాలతో పాటు కుటుంబం వీధిన పడే అవకాశం ఉందని అందువల్ల వాహనదారులు ట్రాఫిక్ పై అవగాహన పెంచుకొని కుటుంబాలతో సంతోషంగా జీవించాలని పట్టణ సీఐ వెంకటనారాయణ కోరారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఆర్ఐ వినోద్, ట్రాఫిక్ ఎస్సై మహేష్, సిబ్బంది పాల్గొన్నారు.

### నాగారంలో శ్వాసకోశ వ్యాధులు నిర్ధారణ పరీక్షలు



**మంథని, ( జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలం నాగారం గ్రామం లోని ప్రజలకు బుధవారం శ్వాస కోసం వ్యాధులు నిర్ధారించడానికి ఎక్సరే పరీక్షలు నిర్వహించారు. ఎక్సరే పరీక్షల కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ పొనగంటి కుమార్ ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ కోయల్ శ్రీహర్ష ఆదేశాల మేరకు నాగారం గ్రామంలో క్యాంపు నిర్వహించడం జరిగిందని ప్రభుత్వ వైద్య బృందం పేర్కొన్నారు. ఈ పరీక్షల్లో టీబీ తో పాటు ఇతరత్రా తేమడ, శ్వాసకోశ వ్యాధులు ఉన్నాయా అనే వాటిపై పరీక్షలు నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. సుమారు 100 మందికి పరీక్షలు నిర్వహించడం జరిగిందని తెలిపారు.

### హామీలను నెరవేరుస్తున్న సర్పంచ్ బైతి దుర్గమ్మ, నవీన్



**ముస్తాబాద్ ఫిబ్రవరి 25( జనం సాక్షి)**ముస్తాబాద్ మండలం తెర్లుమద్ది గ్రామ సర్పంచ్ బైతి దుర్గమ్మ, నవీన్ ఆధ్వర్యంలో ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి ఉచితంగా ఆపరేషన్ నిర్వహించారు గ్రామంలో 75 మందికి పరీక్షలు నిర్వహించగా అందులో ఆరుగురికి ఆపరేషన్ చేయడం జరిగింది. గ్రామ ప్రజల కోస ఆరోగ్యంగా ఉండడం కోసం ప్రైవేట్ కార్పొరేషన్ ఆసుపత్రుల నుండి డాక్టర్లను గ్రామానికి తీసుకువచ్చి వైద్య పరీక్షలు నిర్వహించి మరిన్ని ఉచిత శిబిరాలు నిర్వహిస్తామని సర్పంచి తెలిపారు.

## గుండె పోటుతో గుజ్జ గోపాల్ రావు అనే యువ రైతు మృతి



జమ్మికుంట, ఫిబ్రవరి 25 (జనం సాక్షి):వ్యవసాయ పొలం వద్దకు వెళ్లిన ఓ యువ రైతు గుండెపోటుతో మృతి చెందిన సంఘటన కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గ పరిధిలోని జమ్మికుంట మండలం జగ్గయ్య పల్లి గ్రామంలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం జగ్గయ్య పల్లి గ్రామానికి చెందిన గుజ్జ గోపాల్ రావు (45) అనే రైతు బుధవారం తన వ్యవసాయ పొలం వద్దకు వెళ్లి పొలంలో నీటి పరిశీలిస్తున్న క్రమంలో అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో పొలంలో పడి అక్కడికక్కడే మృతి చెందాడు.మృతునికి భార్య, కూతురు, కుమారుడు ఉన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి కాంట్రాక్టర్లను నియమించలేదు

**మంథని, ( జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా మంథని మున్సిపల్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి కాంట్రాక్టర్లను నియమించలేదని.. లబ్ధిదారులను భయభ్రాంతులకు గురి చేస్తున్నట్లు కౌన్సిలర్ పోతరబోయిన శ్రీలత క్రాంతి చేసిన ఆరోపణలో ఎలాంటి నిజం లేదని ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు గుండ రాజు, తీగల సమ్మయ్య, పోలు శివ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బుధవారం మంథని పట్టణంలోని ఆరో వార్డు ఇందిరమ్మ కమిటీ సభ్యులు మంథని మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్ కు వినతిపత్రం అందజేశారు. మంథని మున్సిపాలిటీ పరిధిలో 13 వార్డులలో ఏ వార్డులో లేనివిధంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల వినతి మేరకు 54 ఇండ్లను మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మంజూరు చేయించాడని వారు పేర్కొన్నారు. నిబంధనల ప్రకారం ఇల్లు నిర్మించుకోవాలని పూర్తి సహకారం అందిస్తామని, ఎవరైనా లబ్ధిదారులను బెదిరింపులు గురిచేస్తే తమ దృష్టికి తీసుకురావాలని మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకువెళ్లి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వారు పేర్కొన్నారు. కొందరు తమ రాజకీయ లబ్ధి కోసమే అధికార కాంగ్రెస్ పార్టీని పార్టీ కార్యకర్తలను బదునం చేస్తున్నారని పోతారవేణి రాజయ్య, అట్టెం వినయ్, కొంతం శ్రీను, మోహన్, నాయని సంతు ఆరోపించారు.



### ప్రశాంతంగా ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు



**మంథని, (జనంసాక్షి ) :** ఇంటర్ మొదటి సంవత్సరం వార్షిక పరీక్షలు బుధవారం ప్రారంభం అయ్యాయి. మొదటి రోజు తెలుగు, హిందీ..సంస్కృతం,.. ఉర్దూ..పరీక్షలు జరిగాయి. మంథని పట్టణంలోని ప్రభుత్వ బాలికల, బాలుర జూనియర్ కళాశాలలో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. బాలికల కళాశాలలో మొత్తం 208 మంది విద్యార్థులకు గాను 202 మంది హజరయ్యారు. బాలుర కళాశాలలో 158 మందికి గాను 154 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. రేపటి నుంచి ద్వితీయ సంవత్సరం వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్నాయి.

## పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించిన సాలంపాడ్ సర్పంచ్



**బోధన్, ఫిబ్రవరి 25 ( జనంసాక్షి ) :** సాలూర మండలం సాలంపాడ్ గ్రామంలో జరుగుతున్న పారిశుద్ధ్య పండ్లను పనులను గురువారం సాలంపాడ్ సర్పంచ్ నర్మదా సంతోష్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గ్రామంలోని ప్రధాన సమస్యలైన పారిశుధ్యం, తాగునీరు, మురికి కాలువల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందన్నారు. మరీ ముఖ్యంగా రంజాన్ పండుగను పురస్కరించుకొని మసీదు పరిసర ప్రాంతాలలో పారిశుధ్య పనులను చేపట్టడం జరిగిందన్నారు. గ్రామంలోని సమస్యలను ఒక్కొకటిగా పరిష్కరిస్తూ గ్రామ అభివృద్ధి కోసం కృషి చేయడం జరుగుతుందని సర్పంచ్ నర్మదా సంతోష్ రెడ్డి వివరించారు. ఆమె వెంట ఉప సర్పంచ్ సత్తార్, గ్రామపంచాయతీ కార్యదర్శి గొట్టుముక్కల హరిత ఉన్నారు.

# బెలూన్ కార్ ఛాలెంజ్ యాక్టివిటీ తో ఉపాధ్యాయుల్లో స్ఫూర్తి

## ఎంఈఓ కట్టా రవీంద్ర చారి

**సైదాపూర్ ఫిబ్రవరి 25 (జనం సాక్షి)** పాఠశాలల్లో సైన్స్ ప్రయోగాల ద్వారా పిల్లల్లో స్ఫూర్తి నింపాలని మండల విద్యాధికారి కట్టా రవీంద్ర చారి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెన్కేపల్లి సైదాపూర్ మండలంలోని ఫిజికల్ సైన్స్, బయలాజికల్ సైన్స్ ఉపాధ్యాయులకు బెలూన్ కార్ యాక్టివిటీ పై అవగాహన కల్పించారు, గౌరవ రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మాత్యులు శ్రీ పొన్నం ప్రభాకర్ చొరువతో పాఠశాలల్లో బెలూన్ కార్ యాక్టివిటీ పై మరింత అవగాహన పెంచేలా కృషి జరుగుతుందన్నారు.పిల్లల్లో ప్రశ్నించే తత్వాన్ని ఆలోచించే వైఖరిని ఉపాధ్యాయులు పెంపొందించాలని వారు పేర్కొన్నారు. ప్రయోగాత్మక విధానం ద్వారా పిల్లలు త్వరగా నేర్చుకుంటారని ఎక్కువ కాలం వారి మెదళ్ళలో అవి నిలిచిపోతాయని పాఠశాలల్లో ప్రయోగశాలలను మరింత మెరుగుపరచాలని వారన్నారు.రాబోయే సైన్స్ డే రోజున పిల్లలకు వివిధ అంశాలలో పోటీ నిర్వహించాలని, హుస్నాబాద్ నియోజకవర్గంలో సైదాపూర్ మండలం సైన్స్ అంశాలలో



ముందంజలో ఉండేలా చూడాలని వారు పేర్కొన్నారు కార్యక్రమంలో మండలంలోని సైన్స్ ఉపాధ్యాయులు అందరూ బెలూన్ కార్ యాక్టివిటీ లో పాల్గొని అనేక అంశాలలో తమ నైపుణ్యాన్ని ప్రదర్శించారు ఈ ఆక్టివిటీ ద్వారా అనేక విషయాలు పిల్లలకు అవగాహన కల్పించవచ్చని వారు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు సిఆర్పిలు సోయం రమేష్ , ఐఇఆర్పి వెంకటేష్ , ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# ఆంజనేయ స్వామి ఆలయానికి స్థలం కేటాయించడం పట్ల ప్రభుత్వానికి ధన్యవాదాలు




**చిగురుమామిడిఫిబ్రవరి25 (జనంసాక్షి):**శ్రీపాంబండ పంచముఖ ఆంజనేయ పీఠం ట్రస్ట్ వారి సౌజన్యంలో కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారంగా వెలుగొందుతున్నటువంటి శ్రీస్వయంభూ పాంబండ పంచముఖ ఆంజనేయ స్వామి వారి పుణ్యక్షేత్రానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా శ్రీపాంబండ పంచముఖ ఆంజనేయ పీఠం దేవస్థానానికి 3ఎకరాల 12గుంటల స్థలాన్ని కేటాయించి ఇచ్చినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి,హుస్నాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు రాష్ట్ర రవాణా,బిసి సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ కు పాంబండ పంచముఖ ఆంజనేయ పీఠం పీఠాధిపతులు పరమహంస పరివ్రాజకాచార్య శ్రీశ్రీశ్రీ పూజ్య గురు హూమేష్ స్వామిజి ధన్యవాదాలు తెలిపారు.కరీంనగర్ జిల్లా చిగురుమామిడి శ్రీఆంజనేయస్వామి ఆలయంలో హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి,గ్రామ సర్పంచ్ ఆకవరం భవాని శివప్రసాద్,ఉపసర్పంచ్ కాశవేణి విజయ రాజు యాదవ్ లు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ మరో కొండగట్టుల దిన దిన అభివృద్ధి చెందుతున్న ఆంజనేయస్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేసిన మాజీఎమ్మెల్యే సతీష్ కుమార్ కు,సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు,మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డికి భక్తులకు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ ఆలయానికి మరిన్ని నిధులు మంజూరు చేసి అభివృద్ధి కార్యక్రమాలు చేసే విధంగా ప్రభుత్వం సహకరించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మామిడి అంజయ్య,సిపిఐ జిల్లా నాయకులు తేరాల సత్యనారాయణ,బిజెపి మండల అధ్యక్షులు పోలోజు సంతోష్ కుమార్,అచ్చ రవీందర్,ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు కొలుగూరి మోహన్ రెడ్డి,తేరాలా అమర్,మిడివెల్లి వెంకటయ్య, ముక్కెర సదానందం,భూపతి నరసింహారెడ్డి,గూడెం లక్ష్మి,కాంగ్రెస్ నాయకులు పూల లచ్చిరెడ్డి,నరసింహారెడ్డి,శ్రీనివాసరెడ్డి,అలయ సిబ్బంధి కీసర ప్రవీణ్ కుమార్,నీలిగొండ వెంకటేష్, ఆంజనేయులు,ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు.

# ఇందిరమ్మ ఇండ్లు గృహప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ



**గన్నేరువరం, ఫిబ్రవరి 25 (జనంసాక్షి):**గన్నేరువరం మండలంలోని ఖాసీంపేట గ్రామంలో బుధవారం మానకొండూరు శాసనస భ్యులు డాక్టర్. కవ్వంపల్లి సత్యనారా యణ పర్యటించారు. గ్రామంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి, చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కర్నె కనకవ్వ - వెంకటి నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశానికి ముఖ్యఅతిథిగా మానకొండూర్ నియోజవర్గ శాసనసభ్యులు, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్. కవ్వంపల్లి సత్యనారాయణ హాజరయ్యారు. గ్రామంలోని రైతు వేదిక భవనంలో మండలానికి సంబంధించిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి, కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. గ్రామ ఉప సర్పంచ్ సందవేణి ఐలయ్య వైకుంఠ రథం బహుకరించారు. మూడవ వార్డు సభ్యుడు కల్లెపెల్లి శ్రీనివాస్ బాడీ ఫ్రీజర్ బహుకరించారు. ఆరవ వార్డు సభ్యుడు ఆడెపు రాజు అంబులెన్స్ బహుకరించారు. ముగ్గురు దాతల నుండి గ్రామపంచాయతీకి అందజేశారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి,తాసిల్దార్ కె. కనకయ్య, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి కిరణ్మయి,గ్రామ సర్పంచ్ కర్నె చంద్రయ్య, ఉప సర్పంచ్ సందవేణి ఐలయ్య, బెజ్జంకి, గన్నేరువరం ఏఎంసి చైర్మన్ పులి కిష్ట, ఏఎంసి డైరెక్టర్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మతంగి అనిల్,వివిధ గ్రామాల సర్పంచులు అరికాంతం గోపాల్ రెడ్డి, జంగిటి ప్రకాష్,డిసిసి జిల్లా ఉపాధ్యక్షుడు కొమ్మెర రవీందర్ రెడ్డి,గన్నేరువరం గ్రామ శాఖ అధ్యక్షుడు చింతల శ్రీధర్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తిప్పర్తి పరిపూర్ణ చారి,కాంగ్రెస్ పార్టీ మండల మహిళ అధ్యక్షురాలు జె.రాజేశ్వరి, కాంగ్రెస్ నాయకులు అల్వాల కోటి, బుర వెంకటేశ్వర్,వెదిరే విజయేందర్, తదితరులు పాల్గొన్నారు.

# దోమల మందు పిచికారికి శ్రీకారం చుట్టిన

## బోధన్ మున్సిపల్ అధికారులు



**బోధన్, ఫిబ్రవరి 25 ( జనంసాక్షి ) :** బోధన్ పట్టణంలో విపరీతంగా పెరిగిపోయిన దోమలకు బుధవారం దోమల మందు పిచికారితో మున్సిపల్ అధికారులు శ్రీకారం చుట్టారు. ఈ మేరకు పట్టణంలోని ఒకటో వార్డులో దోమల మందును పిచికారి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ, మున్సిపల్ చైర్ పర్సన్ తూము పద్మ శరత్ రెడ్డి, కౌన్సిలర్ వేములపల్లి లక్ష్మి శ్రీరామ్మూర్తి, తూము శరత్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు భద్రారావ్, సాయిలు, రామకృష్ణ రెడ్డి, చింటు, సురేందర్, సాయి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# సేవాలాల్ మహారాజ్ విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్



**రుద్రంగి ఫిబ్రవరి 25 (జనం సాక్షి)**రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలం గాయ దిగుట్ట తండాలో సేవాలాల్ మహారాజ్ విగ్రహ ప్రతిష్టా పన కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఆయనతో పాటు కార్పొరేషన్ చైర్మన్‌లు మానాల మోహన్ రెడ్డి,ఈరవత్రి అనిల్ పాల్గొన్నారు.గ్రామ ప్రజలు, తండా పెద్దలు, యువత భారీ సంఖ్యలో హాజరై సంప్రదాయ బంజారా వేషధారణలో మహిళలు,చిన్నారులు సాంస్కృతిక కార్యక్రమాలతో సందడి చేశారు. ఈ సందర్భంగా విప్ ఆది శ్రీనివాస్ చిన్నారులతో కలిసి సరదాగా నృత్యాలు చేసి అందరిని ఆకట్టుకున్నారు.అనంతరం సేవాలాల్ మహారాజ్ విగ్రహాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామాభివృద్ధి, ప్రజల సుఖశాంతుల కోసం ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ బోధించిన సమానత్వం, సేవాభావం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని పేర్కొన్నారు. తండాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రుద్రంగి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చేలుకల తిరుపతి, డిసిసి కార్యదర్శి గడ్డం శ్రీనివాస్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తూమ్ జలపతి, ఆయా గ్రామాల సర్పంచులు ప్రజాప్రతినిధులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్యాలయాన్ని డిఎల్పిఓ విమల అకస్మాక తనిఖీ



**జనం సాక్షి రాయికల్ :**అల్లిపూర్ గ్రామ ంలో బుధవారం రోజున గ్రామపం చాయతీ కార్యాలయంలో డిఎల్పిఓ విమల మరియు ఎంపీఓ సుష్మ పారిశు ధ్యం మరియు రికార్డుల అకస్మక తనిఖీ నిర్వహించారు. అనంతరం గ్రామపంచా యతీని సందర్శించడం జరిగింది. వారికి గ్రామ సర్పంచ్ ఎంబారి గౌతమి వెంకటేష్, వారిని శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా డిఎల్పిఓ విమల మాట్లా డుతూ...గ్రామపంచాయతీ సిబ్బందికి విధులను సక్రమంగా నిర్వర్తించి గ్రామపంచాయతీని ఉత్తమ గ్రామ పంచాయతీల తీర్చిదిద్దాలని సిబ్బందికి సూచనలను తెలియజేశారు. గ్రామపం చాయతీ సిబ్బందికి సబ్బులు,నూనెలు, బెల్లం వస్తువులు అందించడం జరిగింది.ఈ కార్యక్ర మంలో గ్రామపంచాయతీ కార్యదర్శి శేఖర్, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# కీర్తిశేషులు ఎల్. మల్లయ్య వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు




**కరీంనగర్ టౌన్ ( జనంసాక్షి )**కీర్తిశేషులు ఎల్. మల్లయ్య గారి వర్ధంతి సందర్భంగా కరీంన గర్ జిల్లా గంగపుత్రుల బాలుర వసతి గృహంలో జిల్లా సంఘం ఆధ్వర్యంలో ఘన నివాళి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లయ్య గారి చిత్రప టానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.కార్యక్రమానికి అధ్యక్షత వహించిన జిల్లా అధ్యక్షుడు మోసం అంజయ్య మాట్లాడుతూ, మల్లయ్య గారు సమాజ అభ్యున్నతికి చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. గంగపుత్రుల సంఘం అభివృద్ధి కోసం ఆయన చేసిన కృషి యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. సమాజంలో ఐక్యత, సేవా భావం పెంపొందించడంలో మల్లయ్య గారి పాత్ర విశిష్టమని అన్నారు.జిల్లా ప్రధాన కార్యదర్శి గడప కోటేష్‌కుమార్ మాట్లాడుతూ, మల్లయ్య గారి ఆలోచనలు, సేవా దృక్పథం నేటి తరానికి మార్గదర్శకమని తెలిపారు. వారి ఆశయ సాధనకు అందరూ కట్టుబడి పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, సుధాకర్, గడప సత్యనారాయణ, మల్లేశం, అంజనేయులు, కంకయ్య, నరేందర్, సంజీవ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు. కార్పొరేటర్ దేశ్ శిల్పా వేదం కూడా హాజరై మల్లయ్య గారి చిత్రపటానికి నివాళులు అర్పించారు.మల్లయ్య గారి సేవలను స్మరించుకుంటూ రెండు నిమిషాల మౌనం పాటించి కార్యక్రమాన్ని ముగించారు.

# ట్రాఫిక్ చిక్కులు లేకుండా వ్యాపారాలు చేసుకోవాలి సెక్రటరీ బలరాం

**పిట్లం ఫిబ్రవరి 25(జనం సాక్షి)**పిట్లం మండల కేంద్రంలోని చిరు వ్యాపారులు రోడ్లను ఆక్రమించి ట్రాఫిక్ కు ఇబ్బంది కలగకుండా వ్యాపారాలు చేసుకోవాలని తెలిపారు. దుకాణదారులు బోర్డులు ఇతర సామాగ్రి ఏర్పాటు చేయగా వాటిని తొలగించి మరోసారి పెడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న ట్రాఫిక్ ఇబ్బందులను స్థానిక ఎస్ ఐ వెంకట్ రావు సహకారంతో రోడ్డుపై ఉన్న అక్రమాలను తొలగించి పండ్లు దుకాణాలు, పూల బండ్లు దుకాణాలు ను తాత్కాలికంగా వెనక్కి జరిపించడం జరిగింది. పాదచారులకు వాహనదారులకు ఎదురవుతున్న ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించారు. ట్రాఫిక్ నియంత్రణలో కీలక పాత్ర పోషించి అక్రమాలను తొలగించి ట్రాఫిక్ ఇబ్బందులను దూరం చేసిన గ్రామ పంచాయతీ మరియు పోలీస్ సిబ్బందికి వానహదారులు, ప్రజలు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హెల్మెట్ ఒక వస్తువు కాదు ప్రాణాన్ని కాపాడే రక్షణ ఆయుధం: డిసిపి బి. రామ్ రెడ్డి!!

## - అరైవ్ -అలైవ్ లో భాగంగా హెల్మెట్, సీట్ బెల్ట్ యొక్క ఉపయోగాల గురించి అవగాహన

**సుల్తానాబాద్,ఫిబ్రవరి 25(జనంసాక్షి) :** అరైవ్ -అలైవ్ రెండో విడత కార్యక్రమంలో భాగంగా, మంగళవారం, సుల్తానాబాద్ పట్టణంలో హెల్మెట్, సీట్ బెల్ట్ యొక్క ఉపయోగాల గురించి అవగాహన కల్పించి, అనంతరం హెల్మెట్ , సీట్ బెల్ట్ ధరించిన వాహనదారులకు పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి, ఏసీపీ జి. కృష్ణ తో కలిసి గులాబీ పువ్వులు అందించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా డిసిపి రామ్ రెడ్డి మాట్లాడుతూ,ప్రతి మోటార్ సైకిల్ వాహనదారుడు హెల్మెట్ ధరించాలని, హెల్మెట్ ధరించని వారిపై తరచుగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించి, కేసులు నమోదు చేస్తామని తెలిపారు. రోడ్డు ప్రమాదాల్లో హెల్మెట్ ధరించకుండా చాలామంది మోటార్ సైకిల్ వాహనదారులు తరచుగా మరణించడం జరుగుతుందన్నారు ప్రతి ఒక్కరూ వాహనానికి సంబంధించిన డాక్యుమెంట్స్ వెంబడి ఉంచుకోవాలని, త్రిబుల్ రైడింగ్ , రాష్ డ్రైవింగ్ చేయవద్దని సూచించారు. మోటార్ సైకిల్ వాహన చోదకులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని హెల్మెట్ బరువుగా కాకుండా బాధ్యతగా భావించాలని, హెల్మెట్ మా శాసనం కాదు మీ సంక్షేమం, హెల్మెట్ ఒక వస్తువు కాదు ప్రాణాన్ని కాపాడే ఆయుధం. రోడ్ చిన్నదైనా పెద్దదైన, పడితే ప్రమాదమే ఆదమరిస్తే విషాదమైన ఎక్కడైనా ఎప్పుడైనా చిన్నవారైన పెద్దవారైనా ప్రమాదం పొంచి ఉన్నదని ఎవరికెరుక అందుకే



ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు ప్రజలందరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ, సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి, ఎస్ ఐ చంద్ర కుమార్,సిబ్బంది పాల్గొన్నారు.



# నిస్వార్థ ప్రజాసేవకునికి నిలువెత్తు జన్మదిన వేడుకలు!!

## ✧ పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నేతలు!!

**సుల్తానాబాద్,ఫిబ్రవరి 25(జనంసాక్షి) :**

పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే అభివృద్ధి ప్రదాత దాసరి మనోహర్ రెడ్డి జన్మదినాన్ని, పురస్కరించుకొని, మంగళవారం బిఆర్ఎస్ పార్టీ సీనియర్,నేతలు కాంపల్లి రాజు తదితరులు తన నివాసంలో కలిసి బొకే అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సుల్తానాబాద్ పట్టణంలోని మానసిక వికలాంగుల, పునరావాస కేంద్రంలోబీ ఆర్ఎస్ పార్టీ నాయకులు,ఆరేపల్లి రాకేష్, మహమ్మద్ రఫీక్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆరేపల్లి రాకేష్ మహమ్మద్ రఫీక్ కాంపల్లి రాజు మాట్లాడుతూ, పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అభివృద్దే ,ధ్యేయంగా రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడ్డారన్నారు. నిస్వార్థ ప్రజా సేవకునిగా దాసరి మనోహర్ రెడ్డి ఆదర్శంగా నిలుస్తున్నారని, దాసరి మనోహర్ రెడ్డి మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని కోరారు.



# 27న మల్లికార్జునస్వామి విగ్రహ ప్రతిష్టాపన..

## ఆలయ చైర్మన్ గోపు అయిలయ్య యాదవ్..

**గోదావరిఖని, జనంసాక్షి :**
ఈ నెల 27న మల్లికార్జునస్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఆలయ కమిటీ చైర్మన్ గోపు అయిలయ్య యాదవ్ తెలిపారు.గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.బ్రాహ్మణపల్లి-మొర్మూర్ సమీపంలో నిర్వహిస్తున్న మల్లికార్జునస్వామి విగ్రహ ప్రతిష్టాపనకు భక్తులు అధిక సంఖ్యలో హాజరుకావాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ నెల 27,28,29వ తేదీల్లో వివిధ కార్యక్రమాలను చేపట్టనున్నామన్నారు.మార్చి 1న మల్లికార్జునస్వామి జాతర నిర్వహిస్తామన్నారు.జాతరకు సకల సౌకర్యాలు కల్పిస్తున్నామని అయిలయ్య యాదవ్ పేర్కొన్నారు.జాతరలో పట్నాలు,బోనాలను భక్తులు చెల్లించు కుంటారన్నారు. అలాగే ఒగ్గుకథ, ఎడ్లబండ్ల పోటీలు నిర్వహిస్తామన్నారు. ఎడ్లబండ్ల పోటీలో ప్రథమ,ద్వితీయ, తృతీయ బహుమతులు ఇస్తామన్నారు.అదే విధంగా భక్తులకు అగ్నిగుండం ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. గత 66 సంవత్సరాల నుంచి భక్తులు అగ్నిప్రవేశం చేస్తున్నారన్నారు.ఆనవాయితీ ప్రకారం ఈసారి కూడా అదే విధానాన్ని కొనసాగిస్తామని అయిలయ్యయాదవ్ తెలిపారు.ఈ విలేకరుల సమావేశంలో గుండబోయిన భూమయ్య, తదితరులు పాల్గొన్నారు.



# రామగుండం ఎన్టీపీసీ-తెలంగాణ ప్రాజెక్టును సందర్శించిన ఆర్ఈడీ..

**గోదావరిఖని, జనంసాక్షి :**
రీజినల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఈఆర్-2 అండ్ ఎస్ఆర్) అరిందం సిన్హా సమీక్ష నిశ్చితార్థ షెడ్యూల్‌లో భాగంగా బుధవారం ఎన్టీపీసీ-రామగుండం సందర్శించారు.ఈ సందర్శనలో కార్యాచరణ పనితీరు, కొనసాగుతున్న చొరవలను అంచనా వేయడానికి ఆయన రామగుండం కంట్రోల్ రూమ్‌ను పరిశీలించారు.కొత్తగా అభివృద్ధి చేయబడిన తెలంగాణ ప్లాంట్ క్యాంటీన్‌ను కూడా ఆయన ప్రారంభించారు.తరువాత తెలంగాణ కంట్రోల్ రూమ్‌ను సందర్శించారు.అక్కడ ఆయన ఆపరేటింగ్ బృందాలతో సంభాషించారు.ప్లాంట్ పనితీరును సమీక్షించారు. వివిధ వాటాదారులతో తన నిశ్చితార్థంలో భాగంగా సిన్హా యువ కార్యనిర్వాహకులు, యూనియన్లు, అసోసియేషన్ ప్రతినిధులతో ఇంటరాక్టివ్ సెషన్‌లను నిర్వహించారు.బహిరంగ సంభాషణ,నిర్మాణాత్మక సంభాషణను పెంపొందించారు.ఆ తరువాత ఆయన బిజినెస్ యూనిట్ హెడ్, స్టేషన్ నాయకులు,సెక్షనల్ హెడ్‌లతో సమగ్ర సమీక్షా సమావేశానికి అధ్యక్షత వహించారు.పనితీరు పారామితులు, వ్యూహాత్మక ప్రాధాన్యతలు, భవిష్యత్తు కార్యాచరణ మెరుగుదలపై దృష్టి సారించారు.ఈ సందర్శన ఎన్టీపీసీ-రామగుండం.. తెలంగాణ అంతటా శ్రేష్ఠత, సహకారం,నిరంతర అభివృద్ధికి నాయకత్వ నిబద్ధతను నొక్కి చెప్పింది.




# కమ్యూనిజం అజేయమైనది..

## - దోపిడీ ఉన్నంతకాలం కమ్యూనిజం సజీవంగా ఉంటుంది..

## - సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్..

గోదావరిఖని, జనంసాక్షి :
సిపిఐ (ఎంఎల్) మాస్‌లైన్ ప్రజా పంథా పార్టీ, ప్రజా సంఘాలు పీవైఎల్, పీడీఎస్‌యూ,పీఓడబ్ల్యు, రైతు సంఘం, టీయూసీఐ ఆధ్వర్యంలో స్థానిక రామగుండం హౌసింగ్ బోర్డులో ఉన్న కత్తెరమల్ల పోచన్న స్మారక స్తూపం వద్ద కుటుంబ సభ్యులు, పార్టీ నాయకులు కలిసి నివాళులు అర్పించి బుధవారం సభ నిర్వహించారు.ముందుగా రెండు నిమిషాలు మౌనం పాటించిన అనంతరం సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్ మాట్లాడుతూ దేశంలో దోపిడీ ఉన్నంతకాలం, దేశంలో అసమానతలు ఉన్నంతకాలం, దేశంలో ఆధిపత్యం ఉన్నంతకాలం కమ్యూనిజం అజేయంగా ఉంటుంది. కమ్యూనిజం లేకుండా చేస్తామని కలగంటున్న భారత బిజెపి పాలకులకు నిరాశే ఎదుర్కొనక తప్పదు. కేవలం అడవులను ఖాళీ చేయించినంత మాత్రాన విజయం సాధించామని విర్రవీగడం అవివేకమే అవుతుంది. ప్రజల గుండెల్లో ఎర్రజెండా ఎప్పుడూ సజీవంగానే ఉంటుంది. ఆటు పోట్లు ఎదురైనా నిర్బంధాలు ఎదురైనా తిరిగి పోరాటాలు నిర్వహిస్తుంది.స్థూపం వద్ద జెండాను పివైఎల్ జిల్లా కార్యదర్శి కట్టా తేజేశ్వర్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ ప్రజాపంథా జిల్లా నాయకులు తోకల రమేష్, గుమ్మడి వెంకన్న, ఈసంపల్లి రాజేందర్,ఆడెపు శంకర్,గొల్లపల్లి చంద్రయ్య, కోడిపుంజుల లక్ష్మి, కట్టా తేజేశ్వర్, మార్త రాములు, ఇనుగాల రాజేశ్వర్,బుషిపాక దేవయ్య తుళ్ల శంకర్ మార్త రాద, కాలువల రాయమల్లు, గట్టయ్య, పారునంది నాని, కలువల క్రాంతి, క్యాదాసి సురేష్, సునీల్ కుమార్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# జీఎం సమావేశ మందిరంలో 'ప్రయాస్'

గోదావరిఖని, జనంసాక్షి :
సింగరేణి ఆర్‌జీ-1 జీఎం కార్యాలయం సమావేశ మందిరంలో సిఎంపిఎఫ్ అధ్వర్యంలో 6వ 'ప్రయాస్' అనే ప్రత్యేక కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉద్యోగుల భవిష్య నిధి, పెన్షన్ దావాలను తక్షణ పరిష్కారానికి సంబంధించి చురుకైన చర్యలు తీసుకోవడం ద్వారా జీరో పెండెన్సీ' సాధించడం ముఖ్య లక్ష్యంగా నిర్వహించారు.ఈ సమావేశంలో సిఎంపిఎఫ్ రీజినల్ కమిషనర్-1 (రామగుండం) హరి పచౌరి, సిఎంపిఎఫ్ రీజినల్ కమిషనర్-2 (రామగుండం) కె.గోవర్ధన్ ప్రత్యేక అతిధులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా 100 రివైజ్డ్ పిపిఓ ఆర్డర్స్‌ను ఆర్‌జీ-1 జీఎం లలిత్‌కుమార్‌కు అందించారు.ఈ సందర్భంగా జియం మాట్లాడుతూ ఆర్‌జీ-1 ఏరియా ఉద్యోగులకు సంబంధించిన సిఎంపిఎఫ్ నెంబర్ అలాట్‌మెంట్,పదవి విరమణ పొందిన ఉద్యోగుల క్లయిమ్స్ త్వరితగతిన పూర్తి చేయాలనీ కోరారు. ఈ సందర్భంగా సిఎంపి.ఎఫ్ రీజినల్ కమిషనర్-1 (రామగుండం) హరి పచౌరి మాట్లడుతూ సింగరేణి ఉద్యోగులకు సంబంధించిన పెండింగ్



సియంపియయఫ్ కోల్‌మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ సమస్యలను పరిష్కరిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ నెల చివరలో పదవి విరమణ పొందనున్న సిఎంపిఎఫ్ రీజినల్ కమిషనర్-1 (రామగుండం) హరి పచౌరిని జియం లలిత్‌కుమార్, పర్సనల్ అధికారులు వారిని శాలువాలతో సన్మానించి జ్ఞాపికను అందజేసి వారి శేషజీవితం సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని కోరారు.ఈ సమావేశములో యస్ఓటు జియం చంద్రశేఖర్, డిజియం (ఫైనన్స్) ధనలక్ష్మిభాయ్, పర్సనల్ అధికారులు వేణు, శ్రావణ్‌కుమార్, హన్మంతరావు, ఫిరోజ్‌ఖాన్, గనుల సంక్షేమ అధికారులు గణేష్,నిహాల్‌సాయి,నాగరాజు, అకౌంట్స్ ఆఫీసర్ రజిని, సీఎంపీఎఫ్ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బాధ్యతలు స్వీకరించిన పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్

- ❍ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే విజయరమణారావు
- ❍ కలిసి పని చేద్దాం పట్టణాన్ని అభివృద్ధి చేసుకుందాం: చైర్మన్ మల్లయ్య



**పెద్దపల్లి,ఫిబ్రవరి 25(జనంసాక్షి) :** అందరి సహకారంతో పెద్దపల్లి పట్టణాన్ని మరింత అభివృద్ధి చేయడం కోసం కృషి చేస్తామని మున్సిపల్చైర్మన్ నూగిళ్ళ మల్లయ్య అన్నారు.బుధవారం మున్సిపల్ కార్యాలయంలో ఎమ్మెల్యే విజయ రమణారావు సమక్షంలో చైర్మన్ గా బాధ్యతలను స్వీకరించారు.ముందుగా చైర్మన్ చాంబర్లో వేదపండితుల సమక్షంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం చైర్మన్, వైస్చైర్మన్ బాధ్యతలు స్వీకరించారు. పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో బుధవారం, నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్ నూగిళ్ళ మల్లయ్య, శాసనసభ్యులు చింతకుంట విజయరమణరావు సమక్షంలో తన పదవి బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నూతన పాలక వర్గానికి శుభాకాంక్షలు తెలిపి, చైర్మన్, పాలకవర్గం కలిసికట్టుగా పనిచేసి అభివృద్ధికి కృషి చేయాలని, ప్రజా సమస్యల పరిష్కారానికి అందుబాటులో ఉండాలని సూచించారు.ఈ సందర్భంగా పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిళ్ళ మల్లయ్య మాట్లాడుతూ పట్టణ ప్రజలు ఆదరించి ఆశీర్వదించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. బాధ్యతలను అప్పగించిన విజన్నకు రుణపడి ఉంటామన్నారు. ఎమ్మెల్యే సహకారంతో పట్టణాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. ఈ పట్టణంలో సామాన్య రైతు కుటుంబంలో పుట్టి పెరిగాను.ఇక్కడి రోడ్ల మీద నడిచాను,కంచెర బావి నీళ్లు తాగి పెరిగినవాడినని, ఇక్కడి సమస్యలను దగ్గరగా చూశానన్నారు.అందుకే ఈ పదవిని 'అధికారం'గా కాకుండా, సేవ చేసే అవకాశంగా భావిస్తున్నానని తెలిపారు. పట్టణంలో ఇంకా చాలా మెరుగుపరచాల్సిన అంశాలు ఉన్నాయని వాటి అన్నిటిని అందరి సహకారంతో పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. ప్రతి ఇంటికి శుభ్రమైన తాగునీరు, మంచి డ్రైనేజీ వ్యవస్థ, పక్కాగా తడి, పొడి చెత్త అమలు, రోడ్లు, వీధుల దీపాలు, పార్కుల అభివృద్ధి, మెరుగైన ఆరోగ్యం, విద్యా సౌకర్యాలు, యువతకు ఉపాధి అవకాశాలు, స్వచ్ఛతకు పెద్దపీట వేస్తా అన్నారు. ప్రజల నమ్మకాన్ని ఎప్పటికీ వమ్ము చేయనని, పారదర్శకంగా, నిజాయితీగా, పక్షపాతం లేకుండా అందరికీ సమానంగా పనిచేస్తానని మాట ఇస్తున్నానని తెలిపారు. బాధ్యతలను స్వీకరించిన చైర్పర్సన్, వైస్చైర్మన్ను తోటి కౌన్సిలర్లు, అధికారులు సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు, మాజీ కౌన్సిలర్లు, పట్టణ నాయకులు సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్,వైస్ చైర్మన్ ముస్కాన్ నాజ్,సుల్తానాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, నూతనంగా ఎన్నికైన మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎలిగేడు మండల కేంద్రంలో ఘనంగా మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి జన్మదిన వేడుకలు



**ఎలిగేడు,ఫిబ్రవరి 25(జనంసాక్షి) :** ఎలిగేడు మండలం కేంద్రములో బుధవారం పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి నియోజకవర్గ ఇంచార్జీ దాసరి మనోహర్ రెడ్డి జన్మదిన వేడుకలు మండలం కేంద్రములో మాజీ ఎంపీపీ తానిపర్తి స్రవంతీ మోహన్ రావు ,బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు ,కార్యకర్తల ఆధ్వర్యములో ఘనంగా నిర్వహించారు. అనంతరం టపాసులు కాల్చి ,కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణి చేసారు.మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఆధ్వర్యములో పెద్దపల్లి నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందినది అన్నారు. ప్రజలు అందరూ కే సి ఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారు అన్నారు.ఈ కార్యక్రమములో మాజీ ఎం పీ పీ తానిపర్తి స్రవంతీ మోహన్ రావు, మండలం పార్టీ అధ్యక్షులు రాంరెడ్డి ,సుల్తానా పూర్ గ్రామ సర్పంచ్ కవ్వంపల్లి బాపయ్య ,మాజీ సర్పంచులు కొండయ్య రాజా ,స్వప్న కుమార్ ,లక్ష్మన్ బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ముగ్గురు మందు బాబులకు జైలు శిక్ష ..

**27 మందికి 34,800/-జరిమానా**

**పెద్దపల్లి ట్రాఫిక్ సిఐ బి అనిల్ కుమార్**



**పెద్దపల్లి,ఫిబ్రవరి 25(జనంసాక్షి) :** రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో పోలీస్ కమీషనర్ ఆదేశాల మేరకు మందు బాబులపై పెద్దపల్లి ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేకనిఘా పెట్టారు. తాగి వాహనాలు నడిపే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటున్నారు. కేసు నమోదు చేసి జరిమానాలతో సరిపెట్టకుండా పెద్దపల్లి కోర్టు ముందు హాజరు పరిచి ఏకంగా జైలుకు తరలించడం జరుగుతుంది. గత కొద్ది కాలంగా పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ వారి సిబ్బంది వాహన తనిఖీలలో మద్యం సేవించి పట్టుబడిన 30 మంది వాహనదారులను బుధవారం పెద్దపల్లి కోర్టులో హాజరుపరచగా జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ ఇన్చార్జ్ ఆఫ్ సెకండ్ క్లాస్ జడ్జి ఎన్ .మంజుల విచారించి 03 ముగ్గురికి 1 .దుర్గం నరేందర్, తండ్రి పేరు : నారాయ ణ, వయస్సు : 41 సంవత్సరాలు, నివాసం : శాంతినగర్, పెద్దపల్లి,లి1 రోజుజైలు శిక్షలి, 2.గుండేటి సాగర్ తండ్రి పేరు : దుర్గయ్య, వయస్సు : 30 సంవత్సరాలు, నివాసం : గట్టేపల్లి, లి4 రోజులు జైలు శిక్షలి, 3.గడ్డం మల్లయ్య, తండ్రి పేరు:పోచాలు, వయస్సు :65 సంవత్సరాలు, నివాసం : బంధం పల్లి, లి5 రోజుల జైలు శిక్షలి విధించారు.27 మందికి 34,800/– జరిమానా విధించారు .ఈ సందర్భంగా సిఐ అనిల్ కుమార్ మాట్లాడుతూ. ప్రమాదాల నివారణ లక్ష్యంగా మందుబాబులపై ప్రత్యేక దృష్టి సారించాం అని రోడ్డు ప్రమాదలలో అత్యధికంగా జరిగేవి మద్యం సేవించి వాహనాలు నడపడం వలన అని అన్నారు.జరిమానాలు విధిస్తున్న చాలామందిలో మార్పు రావడం లేదని పలుమార్లు మద్యం సేవించి వాహనాలు నడిపి పట్టుబడిన వారిని కోర్టు లో హాజరు పరచగా జడ్జి జైలు శిక్షతోపాటు జరిమానాలు కూడా విధిస్తున్నారు అని తెలిపారు.

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులుగా మేంగని చంద్రశేఖర్



**సుల్తానాబాద్,ఫిబ్రవరి 25(జనంసాక్షి) :** తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులుగా,మేంగని చంద్రశేఖర్ను తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు ఓరుగంటి ఆనంద్ ఎన్నిక చేశారు.ఈ సందర్భంగా, మేంగని చంద్రశేఖర్కు నియామక పత్రం అందజేశారు.ఈ సందర్భంగా మేంగాని చంద్రశేఖర్,మాట్లాడుతూ, పెద్దపల్లి జిల్లా పరిధిలోగల అన్ని మండలాలలో వారం రోజుల్లో మండల కమిటీలు ఏర్పాటు చేస్తామని తెలంగాణ ఉద్యమకారుల యొక్క హామీలు అమలు చేసేంతవరకు, వరకు పోరాటం కొనసాగిస్తామని తెలిపారు.నా నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు ఓరుగంటి ఆనంద్, ఉపాధ్యక్షులు పడిగేలా రవీందర్ రెడ్డి,ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఉద్యమకారుల ఫోరం చైర్మన్ కనకం కుమారస్వామి తెలంగాణ ఉద్యమకారులు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.



## కామారెడ్డి ఎమ్మెల్యే,వెంకట రమణారెడ్డిని పరామర్శించిన బీజేపీ నేతలు

**సుల్తానాబాద్,ఫిబ్రవరి 25(జనంసాక్షి) :** కామారెడ్డి శాసనసభ్యులు కాటిపల్లి వెంకటరమణారెడ్డి క్యాంపు కార్యాలయంపై కాంగ్రెస్ గుండాల దాడి జరుగగా, మంగళవారం ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డిని, కామారెడ్డి క్యాంపు కార్యాలయంలో కలిసి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి, సీనియర్ బిజెపి నేత రాష్ట్ర నాయకులు, నల్ల మనోహర్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు సౌదరి మహేందర్ యాదవ్, మిట్టపల్లి ప్రవీణ్ కుమార్, బిజెపి సుల్తానాబాద్ మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శులు కోట నాగేశ్వర్, కొల్లూరి సంతోష్ కుమార్, యువమోర్చ అధ్యక్షులు కొమ్మిడి రాజేందర్ రెడ్డి, మాటూరి వెంకటస్వామి, ఎర్రం సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## సుల్తానాబాద్ మండల కేంద్రంలో ఘనంగా మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**సుల్తానాబాద్,ఫిబ్రవరి 25(జనంసాక్షి) :** మండల కేంద్రంలో పెద్దపల్లి అభివృద్ధి ప్రదాత మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పారుపల్లి గుణపతి,మండల పార్టీ సీనియర్ నాయకులు మొరపల్లి మోహన్ రెడ్డి, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు తాళ్ళపల్లి మనోజ్ గౌడ్, మండల పార్టీ కన్వీనర్లు బోయినీ రాజమల్లయ్య, గుడిపాటి శ్రీనివాసరెడ్డి, ఫకీర్ యాదవ్, మోల్గూరి అంజయ్య గౌడ్ సుద్దాల సర్పంచ్ ఒజ్జ సంపత్ యాదవ్, 11వ వార్డు కౌన్సిలర్ శంకరమ్మ, మాజీ సర్పంచ్ కల్వల శ్రావణ్,ఆకుల రాజయ్య, సాజిద్,కనకం శంకర్, పొన్నం ఎల్లయ్య, కౌన్సిలర్ అభ్యర్థులు, గాజుల అరుణ్, గందె మల్లికార్జున్, బుర్ర రమేష్ , కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన మున్సిపల్ చైర్మన్ కు అభినందనల వెలువా



**సుల్తానాబాద్, ఫిబ్రవరి 25 (జనంసాక్షి) :** ఇటీవల జరిగిన రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల్లో, మున్సిప ల్ చైర్పర్సన్ గా ఎన్నికైన బిరుదు రాధాకృష్ణ సమత వివాహ మహోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం కాంగ్రెస్ నేతలు వేగోళం కరుణాకర్ గౌడ్,పెగడ పరశు రాములు ఆధ్వర్యంలో అభినందనలు తెలిపి,వివాహ మహోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.



## పరమార్శ!!

**సుల్తానాబాద్,ఫిబ్రవరి 25(జనంసాక్షి) :** పెద్ద పల్లి,బిజెపి మండల అధ్యక్షులు మాజీ ఎంపీటీసీ కాసర్ల జనార్ధన్ రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో, మంగళవారం బిజెపి జిల్లా అధ్యక్షులు కర్రే సంజీవరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు సౌదరి మహేందర్ యాదవ్, మాటూరు వెంకటస్వామి, తదితరులు ప్రగాఢ సానుభూతి ప్రకటించి సంతాపం వ్యక్తం చేశారు.




# రాగినేడు అభివృద్ధికి అల్ట్రాటెక్ సంస్థ హామీ

**- యూనిట్ హెడ్ శ్రీనివాస్ రెడ్డిని కలిసిన సర్పంచ్ సోమకుమార్**

**పెద్దపల్లి,ఫిబ్రవరి 25(జనంసాక్షి) :**
పెద్దపల్లి మండలం రాగినేడు గ్రామ అభివృద్ధిలో భాగంగా బసంత్ నగర్ లోని అల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీ యూనిట్ హెడ్ శ్రీనివాస్ రెడ్డి ని శనివారం గ్రామ సర్పంచ్ సోమకుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సర్పంచ్ వారికి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ సమస్యలపై సానుకూలంగా స్పందించిన యూనిట్ హెడ్, సర్పంచ్ సోమకుమార్ ని శాలువాతో ఘనంగా సన్మానించారు.

**- వినతి పత్రం సమర్పణ :**
గ్రామంలో గతంలో సంస్థ నిర్మించిన రామాలయ పునరుద్ధరణ (రంగులు, ఫ్లోరింగ్ పనులు) మరియు తాగునీటి అవసరాల కోసం ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ నిర్వహణ బాధ్యతలను తిరిగి చేపట్టాలని కోరుతూ సర్పంచ్ వినతి పత్రం అందజేశారు.

**- యూనిట్ హెడ్ హామీ :**
ఈ విన్నపంపై యూనిట్ హెడ్ శ్రీనివాస్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ.. రాగినేడు గ్రామానికి తమ సంస్థతో ఉన్న పూర్వపు అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.సామాజిక బాధ్యత (సి ఎస్ ఆర్) కింద రామాలయం మరియు వాటర్ ప్లాంట్ పునరుద్ధరణ పనులను త్వరలోనే చేపడతామని ఆయన స్పష్టమైన హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా సర్పంచ్ హర్షం: వ్యక్తం చేశారు.గ్రామ అభివృద్ధికి అల్ట్రాటెక్ యాజమాన్యం ముందుకు రావడం పట్ల సర్పంచ్ సోమకుమార్ హర్షం వ్యక్తం చేస్తూ, యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ప్రతినిధులు, యువకులు మరియు ఫ్యాక్టరీ అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా పోచమ్మ బోనాలు

**ఎలిగేడు,ఫిబ్రవరి 25(జనంసాక్షి) :**
ఎలిగేడు మండలం దూళికట్ట (యాస్వాడపల్లి)లో బుధవారం మున్నూరు కాపు మరియు యాదవ సంఘం కలిసి ఘనంగ పోచమ్మ భోనాలు నిర్వహించారు.మహిళలు పెద్దఎత్తున భోనాలని నెత్తిమీద పెట్టుకుని పోచమ్మ ఆలయానికి వెళ్లారు. మున్నూరు కాపు మరియు యాదవ సంఘం కులస్తులశీదరు పాల్గొన్నారు. పిల్లలు పెద్దలు మహిళలు బారి సంఖ్యలో భోనాలతో ఊరేగింపు నిర్వహించడం జరిగింది ఊరిలో ప్రజలు అందరు మంచిగుండాలని పాడి పంటలు పశువులు మంచిగుండాలని మొక్కుబడి చెల్లించుకున్నరు.దూళికట్ట పంబాల పూజారుల జమ్మిడికేలతో పోచమ్మ పాటలతో నృత్యం చేశారు.






## నేటి నుండి శ్రీవేంకటేశ్వర స్వామి 40వ వార్షిక బ్రహ్మోత్సవాలు

**యైటింక్లయిన్ కాలనీ ఫిబ్రవరి 25 (జనంసాక్షి) :**
పట్టణములోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ 40వ వార్షిక బ్రహ్మోత్సవాలను నేటి నుండి నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. 26న స్వామివారికి అభిషేకాలు, స్వస్తివాచనం, రక్షాబంధనం, అంకురారోపణము, అగ్ని ప్రతిష్ట, 27న ధ్వజారోహనము, ఎదరుకోలు సాయంత్రం స్వామి వారికి కల్యాణం, స్థాళీపాకం, 28న నిత్యహవనము, సుదర్శన హెూమం, సాయంత్రం వసంతోత్సవం, 1న నిత్యపూజలు, నారాసింహేష్టి, రాత్రి భేరి పూజ, డోలోత్సవం, గరుడసేవ, 2న నిత్యపూజలు, పుత్రకామేష్టి, సాయంత్రం రథోత్సవం, ఆలయ ఆవరణలో సహస్ర దీపాలంకరణ, 3న 10గంటలకు పూర్ణాహుతి, పుష్కరిణిలో చక్రస్నానం, అవబృుతం, 12గంటలకు అన్నప్రసాద వితరణ, 4న సాయంత్రం నాకబలి, పుష్పయాగం, ఏకాంత సేవలు చేయనున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు గోవర్ధనగిరి జగన్నాథాచార్యులు, భానుప్రసాదాచార్యులు తెలిపారు. ఈ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరారు. సుదర్శన హెూమం,వగైరా కైంకర్యములలో పాల్గొనే భక్తులు ఆలయంలో ముందుగా సంప్రదించాలని వారు కోరారు.

## 28న శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహెూత్సవం

**యైటింక్లయిన్ కాలనీ ఫిబ్రవరి 25 (జనంసాక్షి) :**
నగర కార్పోరేషన్ పరిధిలోని 19వ డివిజన్ న్యూమారేడుపాకలో గల శ్రీనాగుల మల్లిఖార్జునస్వామి దేవస్థాన ఆవరణలో గల శ్రీ లక్ష్మీనరసింహస్వామికి ఈ నెల 28న కళ్యాణ మహెూత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ ఫౌండేషన్ అధ్యక్షుడు కొండిల్ల రాంచందర్, ఆలయ అర్చకులు బొందుగుల అరవింద్ ఆచార్యులు ఒక ప్రకటనలో తెలిపారు. 27న సాయంత్రం 4గం.ల నుండి భజన, స్వామి వారి పల్లకి సేవ నిర్వహిస్తున్నట్లు, 28న ఆలయంలో పలు ప్రత్యేక పూజలు నిర్వహించి సాయంత్రం స్వామి వారి కల్యాణం అత్యంత అంగరంగవైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కల్యాణ వేడుకల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని వారు కోరారు.

# ఏఐఎఫ్‌బి పార్టీ పెద్దపల్లి జిల్లా కన్వీనర్‌గా కొలిపాక శ్రీనివాస్ నియామకం

**పెద్దపల్లి,ఫిబ్రవరి 25(జనంసాక్షి) :**


అంబటి జోజి రెడ్డి

ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ (ఏఐఎఫ్‌బి) తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా కన్వీనర్‌గా కొలిపాక శ్రీనివాస్‌ను నియమించినట్లు రాష్ట్ర కన్వీనర్ అంబటి జోజి రెడ్డి ప్రకటించారు.ఈ నియామకం తక్షణ ప్రభావంతో అమల్లోకి వచ్చినట్లు తెలిపారు.జిల్లాలో పార్టీ బలోపేతం లక్ష్యంగా ఈ నియామకం చేపట్టినట్లు పేర్కొన్నారు.మండల, పట్టణ, గ్రామ స్థాయి కమిటీలను సమన్వయం చేసి పార్టీ కార్యక్రమాలను వేగవంతం చేయాలని శ్రీనివాస్‌కు సూచించారు.సభ్యత్వ నమోదు కార్యక్రమాలు, ప్రజా సమస్యలపై ఆందోళనలు, ప్రభుత్వ విధానాలపై స్పందన వంటి అంశాల్లో చురుకుగా వ్యవహరించాలని ఆదేశించారు.అంబటి జోజి రెడ్డి మాట్లాడుతూ సుభాష్ చంద్ర బోస్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లే దిశగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని సూచించారు. జిల్లాలో పార్టీని మరింత విస్తరించి ప్రజలకు చేరువ చేసే కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా కొలిపాక శ్రీనివాస్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేస్తూ జిల్లాలో సంస్థాగత బలోపేతానికి కృషి చేస్తానని వెల్లడించారు. యువత, మహిళలు మరియు అన్ని వర్గాల ప్రజలను పార్టీ వైపు ఆకర్షించేలా కార్యక్రమాలు చేపడతానని పేర్కొన్నారు.కొలిపాక శ్రీనివాస్ నాయకత్వంలో పెద్దపల్లి జిల్లాలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని పార్టీ వర్గాలు ఆశాభావం వ్యక్తం చేశాయి.



## కార్పోరేటర్ చక్రపాణిని సన్మానించిన పద్మశాలి సేవా సంఘం

**యైటింక్లయిన్ కాలనీ ఫిబ్రవరి 25 (జనంసాక్షి):**
పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో 18వ డివిజన్ కార్పోరేటర్‌గా గెలుపొందిన దేవనపల్లి చక్రపాణిని పూలమాల, శాలువాలతో ఘనంగా సన్మానించారు. పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో స్థానిక హనుమాన్‌నగర్ భవాని ఫంక్షన్ హాల్‌లో మంగళవారం రాత్రి జరిగిన కార్యక్రమంలో నూతన కార్పొరేటర్‌ను ఘనంగా సన్మానించి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.... పద్మశాలి కుల బంధువులు అందరూ కలిసి పని చేశారని అన్నారు. కార్పొరేట్‌గా చక్రపాణి మాట్లాడుతూ పద్మశాలి కుల బాంధవులందరికీ ధన్యవాదాలు తెలుపుతూ భవిష్యత్తులో పద్మశాలి కుల బాంధవుల సమస్యలు, సంఘం నిర్మాణ భవనం పూర్తి చేయడం, 8కాలనీలోని 18వ డివిజన్ ప్రజల సమస్యలు పరిష్కరించటానికి ముందుంటానని తెలిపారు. సంఘం ప్రధాన కార్యదర్శి సాంబారి రాజేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు జీ. రాజేష్, అనుమ రాయమల్లు, బండారి రాయమల్లు, బుర్ల దామోదర్, మాటేటి సతీష్, కుర్మా శ్రీనివాస్, జీ. ప్రభాకర్, సింగం ప్రకాష్, బండారి రాయమల్లు, 5మెన్ కమిటీ సభ్యులు నెల్లి కనకయ్య, మెరుగు రాజేశం, తాటిపాముల రాజ్యలక్ష్మి, సత్యనారయణ, మంతు బిక్షపతి, ఆడపు శ్రీనివాస్, కుడికల రమేష్, సంపత్, గుండేటి రామకృష్ణ, మహేందర్, బుర్ల ప్రభాకర్, సచిన్, రవి, కుల బాంధవులు పాల్గొన్నారు.

## తరుచుగా క్లిష్టమైన ఆపరేషన్ల నిలయంగా పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి

- ❑ బుధవారం ఇరువురు మహిళలకు శస్త్ర చికిత్స నిర్వహించిన వైద్య బృందం
- ❑ డాక్టర్ కే శ్రీధర్ (సూపరిండెంట్)





**పెద్దపల్లి,ఫిబ్రవరి 25(జనంసాక్షి) :**
పెద్దపల్లి పట్టణానికి చెందిన 45 సంవత్సరాల ఒక మహిళ గర్భసంచి లో పెద్ద గడ్డ ఉండడం తీవ్రమైన కడుపు నొప్పి మరియు రక్త స్రావం తో పెద్దపల్లి మాతా శిశు కేంద్రంలో సంప్రదించడం జరిగిందనీ ఆస్పత్రి సూపర్డెంట్ డాక్టర్ శ్రీధర్ తెలిపారు.డ్యూటీ లో వున్న డాక్టర్ రవళిక అవసరమైన పరీక్షలు చేసి పేషెంట్ ను రెండు రోజుల క్రితం అడ్మిట్ చేయడం జరిగిందనీ. సదరు పేషెంట్ కు బుధవారం విజయవంతంగా శస్త్ర చికిత్స నిర్వహించి దాదాపు 2.5 కేజీల గడ్డను చాలా నైపుణ్యం తో తీయడం జరిగింది.ఈ ఆపరేషన్ లో పాల్గొన్న వైద్య బృందం డాక్టర్ అనసూయ, డాక్టర్ రామం మరియు ఆసుపత్రి సూపరింటెండెంట్ కూడా స్వయంగా పాల్గొన్నారు.దీనితో పాటు గ్రామం రానాపూర్ మండలం పాలకుర్తి చెందిన ఒక 25 సంవత్సరాల మహిళకు (పి సి ఓ డి) సమస్యతో ప్రెగ్నెన్సీ రావడం లేదు అని బాధపడుతూ ఈనెల7న పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించగా,సదరు పేషెంట్ కి కూడా బుధవారం లాప్రోస్కోపిక్ పద్ధతిలో ట్యూబ్స్ యొక్క పని తనాన్ని పరిశీలించి ఒవేరియన్ డ్రిల్లింగ్ లాప్రోస్కోపిక్ పద్ధతి ద్వారా లాప్రోస్కోప్ సర్జన్ డాక్టర్ అమర సింహ రెడ్డి శస్త్ర చికిత్స చేయడం జరిగిందనీ.ఈ ఆపరేషన్ లో పాల్గొన్న వైద్య బృందం డాక్టర్ సాయి ప్రసాద్ మరియు డాక్టర్ భవాని లు పాల్గొన్నారు. ఈ ఆపరేషన్ వల్ల సదరు పేషెంట్ కు ప్రెగ్నెన్సీ వచ్చే అవకాశాలు చాలా మెరుగు పడుతాయి. పైన పేర్కొన్న రెండు క్లిష్టతరమైన ఆపరేషన్లు చేసిన వైద్య బృందాలను మరియు ఆపరేషన్ థియేటర్ స్టాఫ్ లను ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె.శ్రీధర్ ప్రత్యేకంగా అభినందించడం జరిగింది.ఇలాంటి క్లిష్టతరమైన ఆపరేషన్లు పెద్దపల్లి ప్రభుత్వాసుపత్రిలో జరుగుతున్నాయి కావున పెద్దపల్లి ప్రజలు ఇలాంటి సేవలు ఉపయోగించుకోవాలి అని ఆసుపత్రి సూపరింటెండెంట్ ఒక ప్రకటనలో తెలియచేశారు.

## బిజెపి మైనార్టీ మోర్చా నేతల ఆధ్వర్యంలో మేయర్ కోలగని శ్రీనివాస్ కు ఘన సన్మానం



**కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 25 (జనంసాక్షి):**
బిజెపి మైనార్టీ మోర్చా కరీంనగర్ నేతలు బుధవారం రోజున కరీంనగర్ మేయర్ కొలగని శ్రీనివాస్‌ను ఘనంగా సన్మానించారు. ప్ర ప్రథమంగా తెలంగాణ రాష్ట్రంలో కరీంనగర్ బల్దియా ను బిజెపి కైవసం చేసుకున్న శుభ సందర్భాన్ని పురస్కరించుకొని మేయర్ గా , కోలగని శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో బిజెపి మైనార్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి ముజీబ్ , జిల్లా అధ్యక్షుడు సమీ పర్వేజ్ ఆధ్వర్యంలో బుధవారం రోజున కరీంనగర్ నగరపాలక సంస్థ కార్యాలయంలో మేయర్ కోలగని శ్రీనివాస్ ను వారంతా మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మైనార్టీ మోర్చా నేతలు పవిత్ర రమజాన్ మాసాన్ని పురస్కరించుకుని కరీంనగర్ నగరంలో అవసరమైన సదుపాయాలు కల్పించాలని మేయర్ ను కోరారు. ముఖ్యంగా మస్జిద్ పరిసర ప్రాంతాలు, మైనారిటీ వార్డుల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి ముజీబ్, మైనార్టీ జిల్లా అధ్యక్షులు ఎండి సమీ పరవేజ్, రాష్ట్ర నాయకులు ఎండి తాజ్, ఎండి బషీరుద్దీన్, జిల్లా నాయకులు ఎండి సమీ సిద్దిక్ షాదాబ్ , ఎండి అఫాన్ తదితరులు పాల్గొన్నారు.




## రాష్ట్రాన్ని కుదిపేసిన నాగర్‌కర్నూల్ పసిపాప మృతి కొవ్వొత్తులతో ర్యాలీ

**గంభీరావుపేట ఫిబ్రవరి 25 (జనం సాక్షి):**
నాగర్‌కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో చోటుచేసుకున్న రెండు నెలల పసిపాప హత్య రాష్ట్రవ్యాప్తంగా ఆగ్రహ జ్వాలలు రగిలిస్తోంది. అందులో భాగంగా రజక సంఘ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో బుధవారం రోజు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు వారు మాట్లాడుతూ, "రెండు నెలల పసిపాపను కాళ్లతో తొక్కి చంపడం మానవత్వానికే మచ్చ. ఇలాంటి నరరూప రాక్షసులను వెంటనే అరెస్టు చేసి ఉరి శిక్ష విధించాలి" అని డిమాండ్ చేశారు. అగ్రకుల నాయకులు కులం పేరుతో దూషిస్తూ దాడికి పాల్పడ్డారని బాధిత కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం అందించడంతో పాటు, దీనికి కారణమైన వారిపై కేసు నమోదు చేయాలని కోరారు. రాష్ట్రంలో బలహీన వర్గాలకు రక్షణ ఎక్కడని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి నిందితులను కఠినంగా శిక్షించాలని కోరారు. రజక సంఘంమండల అధ్యక్షులు మహేందర్,, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బకుటం తిరుపతి, అంబేద్కర్ యువజనసంఘం అధ్యక్షులు, ఇరి గీ, పరుశరాములు, ఆదర్శ ఆటో యూనియన్ ఉపాధ్యక్షులు కుడికాడి మహేష్, టౌన్ అధ్యక్షులు, గూడపు బాలబుదయ్య, రజక సంఘ అధ్యక్షులు ప్రజలు పాల్గొన్నారు.



## కౌన్సిలర్ గా గెలిచిన ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షునికి జిల్లా అధ్యక్షుడి ఘన సన్మానం

**మెట్ పల్లి, ఫిబ్రవరి 25,(జనం సాక్షి)**
మున్సిపల్ ఎన్నికల్లో 20వ వార్డు నుంచి కౌన్సిలర్ గా గెలిచిన టీ యు డబ్ల్యూ జె ఐజేయు మెట్ పల్లి గౌరవాధ్యక్షులు మాసుల ప్రవీణ్ ను టీయూడబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్షులు చీటి శ్రీనివాస్ రావు బుధవారం రోజున ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే ఐజేయు మెట్ పల్లి అధ్యక్షుడు డా: బూరం సంజీవ్, జనరల్ సెక్రెటరీ మహమ్మద్ అజీమ్, ఉపాధ్యక్షులు జంగం విజయ్, అఫ్రోజ్ , జిల్లా కార్యవర్గ సభ్యులు సాజిద్ పాషా, బాసెట్టి హరీష్, గౌరవ సలహాదారులు దాసం కిషన్ ,క్యాషియర్ మక్సూద్, జాయింట్ సెక్రెటరీ పుంద్ర శశికాంత్ రెడ్డి, పింజర్ శివ, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎండి సమీయుద్దీన్, కార్యవర్గ సభ్యులు పొనగాని మహేందర్, కుర్ర రాజేందర్ ,యానం రాకేష్ ,రఫీ ఉల్లా, సోహెల్ , హైమద్, ముత్యాల రమేష్ , ఓంకారి శ్రీనివాస్,బొల్లం రాజు,మాజీ అధ్యక్షుడు ఆగ సురేష్ సభ్యులు ఆదిల్ పాషా, రమణ, ఏసమేని గణేష్, ఎండి అభిద్, శశి కుమారు, అమ్ముల ప్రవీణ్ ,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సత్య హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**జనం సాక్షి రాయికల్:**
శ్రీ సత్య హాస్పిటల్ ఆధ్వర్యంలో రాయికల్ మండలం రామాజీపేట గ్రామంలో డాక్టర్ ఉదయ్ కుమార్ ఎం డి, డాక్టర్. సిహెచ్ శ్వేత క్రిటికల్ కేర్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించగా మహిళలు పురుషులు మొత్తం 234 మంది కి వారి సమస్యలు తెలుసుకుని దానికి అనుగుణంగా ఎముకల బలపరీక్ష , విటమిన్ డి3, ఇసీజీ , షుగర్, బీపీ పరీక్షలు నిర్వహించారు సుమారు ఒక్కొక్కరికి 3000 రూపాయలు వరకు అయ్యే పరీక్షలు ఉచితంగా చేయగా అట్టి పరీక్షల రిపోర్టులు ఆధారంగా రోగులకు పాటించవలసిన నియమాలు వివరిస్తూ వారికున్న సమస్యను బట్టి ఉచిత మందులు ఇవ్వడం జరిగింది. ఇట్టి వైద్య శిబిరానికి గ్రామ సర్పంచ్ వార్డు సభ్యులు గ్రామ యువకుల సహకారం వలన ఇట్టి ఉచిత వైద్య శిబిరాన్ని విజయవంతం చేయడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు.



## అనారోగ్యంతో ఆత్మహత్య



**గోదావరిఖని, జనంసాక్షి :** స్థానిక హనుమాన్ నగర్ కు చెందిన దాసరి భూమయ్య (75) రిటైర్డ్ మున్సిపల్ ఉద్యోగి అనారోగ్యంతో ఆత్మహత్య కు పాల్పడ్డాడు. ఈనెల 24న అర్ధరాత్రి ఈ ఘాతుకానికి పాల్పడ్డాడు. గోదావరి ఖని వన్ టౌన్ ఎస్ఐ మనోహర్, మృతుని కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. 2020 సంవత్సరంలో పెరాలసిస్ తో బాధపడుతున్నాడు. 2025 నవంబర్ లో బ్రెయిన్ స్ట్రోక్ రావడం వల్ల ఇంట్లోనే ఉంటూ అనారోగ్యంతో తరచూ బాధపడుతూ ఉండేవాడు. ఈనెల 24 రాత్రి 12 గంటల సమయంలో ఇంట్లో అందరూ పడుకుని ఉండగా.. ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. భూమయ్య కూతురు దాసరి రమ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామని వన్ టౌన్ ఎస్ఐ కే మనోహర్ తెలిపారు.

### మేయర్..డిప్యూటీ మేయర్ కార్పొరేటర్లకు సన్మానం..



**గోదావరిఖని, జనంసాక్షి :** స్థానిక శ్రీవీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయం టస్ట్ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్ పాతిపల్లి ఎల్లయ్య, 49వ డివిజన్ కార్పొరేటర్ సాగి సంతోష్‌రావు, 40వ డివిజన్ కార్పొరేటర్ కజాంపురం జయప్రద–రాజేందర్, 51వ డివిజన్ కార్పొరేటర్ రామోజు రేఖ–మహేష్, 5వ డివిజన్ కార్పొరేటర్ మాటూరి సత్యప్రసాద్, 50వ డివిజన్ కార్పొ రేటర్ దూళికట్ట సతీష్‌ను దేవాలయం ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్య క్రమంలో దేవాలయ ట్రస్ట్ చైర్మన్ మామిడిపల్లి భాస్కర్, ప్రధానకార్యదర్శి కజాంపురం ప్రభాకర్, గౌరవ సలహాదారు గుగ్గిల్ల రవీంద్రచారి, ట్రస్ట్ సభ్యులు కందుకూరి మోహనా చారి,కజాంపురం సుధాకర్, శ్రీధర్, పాంచాల శ్రీనివాస్ స్వర్ణకార సంఘం రాష్ట్ర కార్యదర్శి శ్రీకొక్కొండ రమేష్, ఉప్పుల లక్ష్మీ నరసయ్య, మనుమయ సంఘం అధ్యక్షుడు నారాయణ, కోశాధికారి చిలుమల రాధాకృష్ణ, వివిధ విశ్వబ్రాహ్మణ, ఓపా కమిటి సభ్యులు, విశ్వబ్రాహ్మణ కుల బాంధవులు పాల్గొన్నారు.

## సంస్థ ఆస్థుల పరిరక్షణే ధ్యేయంగా విధులు నిర్వహించాలి

### చీఫ్ సెక్యూరిటీ అధికారి బాలరాజు



**యైటింక్లయిన్ కాలనీ ఫిబ్రవరి 25 (జనంసాక్షి) :**
సింగరేణి సంస్థ ఆస్థుల పరిరక్షణే ధ్యేయంగా విధులు నిర్వహించాలని కార్పోరేట్ చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ బాలరాజు సిబ్బందికి సూచించారు. బుధవారం ఆర్జీ–2 ఏరియాకు వచ్చిన సందర్భంగా ఆయన జీఎం కాన్ఫరెన్స్ హాలులో డివిజన్ సెక్యూరిటీ సిబ్బందిచే సమావేశం నిర్వహించారు. ముందుగా రికార్డులను పూర్తి స్థాయిలో పరిశీలించారు. ఎఫ్ఐఆర్‌లు నమోదైన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎఫ్ఆర్ఐ, సీనాఫ్ అఫెన్స్ (సిడిఎఫ్), రిమైండ్ సిడి, కన్సెషన్ రిపోర్ట్, చార్జీషిట్స్. నేరప్రవృత్తి, లోక్ అదాలత్, మెగా అదాలత్, కోర్టు డ్యూటీస్, బెయిలబుల్, నాన్ బెయిలబుల్, వ్యక్తుల మనస్థత్వాలు, సాటి ఉద్యోగులతో, కుటుంబ సభ్యులతో, పిల్లల పట్ల వ్యవహరించాల్సిన తీరును సిబ్బందికి సూచించారు. సంస్థ ఆస్థుల పరిరక్షణే ధ్యేయంగా విధులు నిర్వహించాలని, దొంగతనాలు జరుగకుండా అరికట్టాలని సూచించారు. ఈ సమావేశంలో ఆర్జీ–2,3 ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్స్ షరీఫ్ మహ్మద్, మహ్మద్ షబ్బీరుద్దీన్, సీనియర్ ఇన్‌స్పెక్టర్ పి. స్వామి, జూనియర్ ఇన్స్‌పెక్టర్ పి. రాజయ్య, సీనియర్ సెక్యూరిటీ గార్డులు డి. శ్రీనివాస్ రావు, కె. సురేష్, యం డి మహబూబ్ అలి, ప్రైవేట్ సెక్యూరిటీ సూపర్‌వైజర్లు సాయితేజ, లింగారెడ్డి పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాన్ని సందర్శించిన డిసిపి రామ్ రెడ్డి!!



**సుల్తానాబాద్,ఫిబ్రవరి 25 (జనంసాక్షి) :**
ప్రభుత్వం మంగళవారం నుండి నిర్వహిస్తున్న ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల లో వేస్తుండగా డిసిపి భూక్య రామ్ రెడ్డి ఏసిపి గజ్జి కృష్ణ సీఐ సుబ్బారెడ్డి ఎస్సై చంద్రకుమార్, పరీక్ష కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా 100 మీటర్ల నుండి 200 మీటర్ల పరిధిలో చట్టపరమైన నిబంధనలు కచ్చితంగా అమలు చేయాలని, అనవసర గుంపులు కూడకుండా,చూడాలని ఆదేశాలు జారీ చేశారు. పరీక్షల సమయంలో విద్యార్థులు ఎటువంటి ఒత్తిడికి లోను కాకుండా ప్రశాంత వాతావరణం కల్పించేందుకు పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని డిసిపి రామ్ రెడ్డి సూచించారు.ఆయన వెంట ఏ సి పి గజ్జి కృష్ణ,సీఐ సుబ్బారెడ్డి, ఎస్సై చంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.



## సృజనాత్మకతను వెలికి తీసేందుకే టాలెంట్ టెస్ట్

### ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శిమల్లారపు ప్రశాంత్

**సిరిసిల్ల టౌన్ ఫిబ్రవరి 25 (జనంసాక్షి)**

సిరిసిల్ల జిల్లా కేంద్రంలో బుధవారం రోజున భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్,ఎఫ్,ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్,ఎఫ్,ఐ, జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులకు వార్షిక పరీక్షలు దగ్గర పడుతున్న సందర్భంలో ప్రతి సంవత్సరం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు వార్షిక పరీక్షల కంటే ముందు విద్యార్థుల లోపల దాగి ఉన్న భయాన్ని పోగొట్టి వార్షిక పరీక్షలకు సన్నద్ధం చేసేందుకు ఈ టాలెంట్ టెస్ట్ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు,నిరంతరం విద్యారంగ సమస్యలపై ఉద్యమాలు, పోరాటాలు చేయడమే కాకుండా విద్యార్థుల కోసం వారి సృజనాత్మకతను వెలికి తీసేందుకు ప్రతి సంవత్సరం ఇలాంటి టాలెంట్ టెస్ట్ లు నిర్వహిస్తామని తెలిపారు. ఇందులో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లా కేంద్రంలో అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాల విద్యార్థులు దాదాపు వెయ్యి మంది విద్యార్థులు ఎస్,ఎఫ్,ఐ టాలెంట్ టెస్ట్ లో రాశారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ గర్ల్స్ కన్వీనర్ శ్రీరాముల సంజన , జిల్లా ఉపాధ్యక్షులు జాలపల్లి మనోజ్ కుమార్ జిల్లా కమిటీ సభ్యులు శివ నాయకులు మహేష్, నవీన్, రాకేష్, సాయి రామ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు చేయూత

**కరీంనగర్ టౌన్ ( జనంసాక్షి )**



ఆదరణ సేవా సమితి ఆధ్వర్యంలో మంకమ్మ తోట గర్ల్స్ హై స్కూల్ పాఠశాల యందు పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్షా పలకలు పెన్నులు అందించడం జరిగింది. విద్యార్థులకు పరీక్షల పట్ల భయాన్ని తొలిగే విధంగా అవగాహన నిర్వహించి పరీక్ష పలకలు పెన్నులు అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఇప్త్ర.ప్రమిల మాట్లాడుతూ ఆదరణ సేవా సమితి వారు నిర్వహిస్తున్నటువంటి పర్యావరణం పరిరక్షణ, ప్రభుత్వ పాఠశాలలో వారు చేస్తున్నటువంటి సేవా కార్యక్రమాలను కొనియాడారు. సమాజంలో ఆదరణ సేవా సమితి తన వంతు పాత్ర పోషిస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షురాలు కర్రెపావని - రవి మాట్లాడుతూ ఆదరణ సేవా సమితి ద్వారా ప్రతి సంవత్సరం అనేకమంది ప్రభుత్వం పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు పరీక్షా ప్యాడ్స్ పెన్నులు అందించడం జరిగింది ఇంకా ముందు తన వంతు ఎలాంటి సహకారాలైనా సమాజానికి అందించడానికి ముందుగా ఉంటాము. అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు కర్రే లాస్య, బీర్ల అనిల్ ఉపాధ్యాయురాలు రాధిక తదితరులు పాల్గొన్నారు.

## ప్రహరీ పనులు నిలిపివేయలని అదనపు కలెక్టర్ పిర్యాదు

**ఆర్మూర్,ఫిబ్రవరి 25 (జనంసాక్షి):**



పట్టణంలోని ఎన్టీఆర్ కాలనీకి వెళ్లేందుకు,ప్రజల అవసరాలకు ఉపయోగించే మార్గాన్ని ఆర్టీసీ అధికారులు ప్రహరి గోడ నిర్మించేందుకు మరోసారి యత్నించగా పనులు నిలిపివేయాలని బుధవారం అదనపు కలెక్టర్ అంకిత్ కు వినతి పత్రంతో ఫిర్యాదు అందజేశారు.ప్రహరీ గోడ పనులు చేయకూడదని హైకోర్టు స్టే ఉందని అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.మూడు వారాల్లో కాలనీ వాసులకు రోడ్డు చూయించి ప్రహరీ పనులు నిర్మించుకునేలా చూడాలని జిల్లా కలెక్టర్ ను హైకోర్టు ఆదేశించిందని చెప్పారు.కాలనీ వాసులు స్టే ఉన్న కోర్టు ఆర్డర్ కాపీని గుత్తేదారుకు అందజేయడంతో పనులు నిలిపివేసి వెళ్లిపోయాడన్నారు. స్పందించిన అదనపు కలెక్టర్ జిల్లా ఆర్టీసీ అధికారులను సమాచారం ఇచ్చారు. హైకోర్టు స్టే ఉండగా పనులు ఏలా చేపడతారని, తక్షణమే పనులను నిలిపి వేయించినట్లు సమాచారం.అధికారులను కలిసిన వారిలో విజయ్ అగర్వాల్, జాడే శ్రీనివాస్,ఎన్టీఆర్ కాలనీవాసులు లక్ష్మణ్, నరేష్, రామకృష్ణ, కిరణ్, నాతన్ పాల్ తదితరులు ఉన్నారు.

### శాతవాహన ఫార్మసీ అధ్యాపకురాలు

## అశ్వినికి డాక్టరేట్

**కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 25 (జనంసాక్షి) :**



మానవ శరీరంలో హైపర్ టెన్షన్ (బిపి) నియంత్రణలో సాధారణ టాబ్లెట్లకు ప్రత్యామ్నాయంగా ఈప్రోనియోసోమ్స్ పద్దతి పై చేసిన పరిశోధనకు గాను శాతవాహన ఫార్మసీ విభాగానికి చెందిన అధ్యాపకురాలు జె. అశ్విని చేసిన పరిశోదనకు అనురాగ్ విశ్వావిద్యాలయ పరీక్షల నియంత్రణ విభాగం డాక్టరేట్ ప్రదానం చేసింది. అనురాగ్ విశ్వవిద్యాలయ ఫార్మాసీ విభాగములో డీన్ డాక్టర్ వసుధా భక్షి పర్యవేక్షణలో "ఫార్ములేషన్ డెవలప్మెంట్, ఆప్టిమైజేషన్ అండ్ ఇవాల్యుయేషన్ ఆఫ్ ప్రోనియోసోమ్స్ ఆఫ్ యాంటి హైపెర్టెన్సివ్ డ్రగ్స్" అంశంపై తన పరిశోధన చేసారు. డాక్టరేట్ సాధించిన జె. అశ్విని కరీంనగర్ ఎల్ఎండి సమీపంలోని శాతవాహన ఫార్మసీ కళాశాలలో గత 12 సంవత్సరాలుగా విధులు నిర్వర్తిస్తు, ఫార్మసీ మహిళా విద్యార్థుల వార్డెన్గా కొనసాగుతున్నారు.తనకు ఈ అవకాశం కల్పించిన విశ్వవిద్యాలయ యాజమాన్యముకు ఆధ్యాపకులకు, సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు.



## కుమ్మన్ పల్లిలో ఉపాధి హామీ పథకం గ్రామసభ

**బోధన్, ఫిబ్రవరి 25 ( జనంసాక్షి ) :**

సాలూర మండలం కుమ్మన్ పల్లి గ్రామంలో గురువారం ఉపాధి హామీ పథకం గ్రామసభ సర్పంచ్ శీలం మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ మేరకు గ్రామంలో చేపట్టిన ఉపాధి హామీ పనులకు సంబంధించిన కూలీల వివరాలు, బిల్లుల చెల్లింపులు అంటే అంశాలపై అధికారులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇవ్వడం జరిగింది. ఉపాధి హామీ పథకంలో చేపట్టిన ఈనెల 26వ తేదీన మండలం మండలంలో సోషల్ ఆడిట్ జరగనుంది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శీలం మహేందర్ రెడ్డి తో పాటు గ్రామ కార్యదర్శి మద్దిలేటి, మేట్ రాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ స్కూల్ టాటా ఏసీ వాహనం బోల్తా నలుగురు విద్యార్థులకు గాయాలు

**మల్లాపూర్, పిబ్రవరి25(జనంసాక్షి)**



ప్రైవేట్ పాఠశాల టా టా ఏసి వాహనం బోల్తా పడిన సంఘటన మల్లాపూర్ మండల కేంద్రంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మల్లాపూర్ మండల కేంద్రానికి చెందిన ఓ ప్రైవేట్ స్కూలుకు పలు గ్రామాల నుండి రోజు మాదిరిగానే వాల్గొండ నుండి మల్లాపూర్ కి విద్యార్థులను తీసుకెళ్తుండగా మల్లాపూర్ గ్రామ శివారులో మోడల్ స్కూల్ రోడ్డు దగ్గర స్కూలు టాటా ఏసీ వాహనం అదుపు తప్పి పంట పొలంలోకి దూసుకెళ్లింది. ఈ వాహనంలో ఆ సమయంలో సుమారుగా 15 మంది విద్యార్థులు ఉన్నారు. అందులో నలుగురు విద్యార్థులకు గాయాలు కాగా వెంటనే మల్లాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం నిమిత్తం జగిత్యాల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించినట్లుతెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని చిన్నారులను పోలీసు వాహనంలో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అలాగే ఈ విషయం తెలిసిన వెంటనే హుటా హుటిన మల్లాపూర్ సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్, ఉపసర్పంచ్ గడ్డం సోమరెడ్డి, స్థానిక ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కు వెళ్లి విద్యార్థులకు మెరుగైన చికిత్స అందించాలని వారు కోరారు. ఇట్టి విషయంపై పోలీసులు కేసు నమోదు చేస్తున్నట్లు తెలిపారు.



## నాగర్ కర్నూల్ దాడిని ఖండించిన రజక బీసీ సంఘం నాయకులు..

**మేడిపల్లి (జనంసాక్షి):**

కులం పేరుతో దాడి, పసికందు మృతి, బాధ్యుల కఠిన శిక్ష కోసం పోరుమళ్ళ గ్రామంలో కొవ్వొత్తులతో నిరసన.నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మర మల్లన్న జాతరలో రజక సామాజిక వర్గానికి చెందిన కుటుంబంపై జరిగిన దాడి వల్ల పసిబిడ్డ మౌనిక మృతి అత్యంత బాధాకరమైన విషయం. ఈ అమానవీయ ఘటనను నిరసిస్తూ రజక బీసీ సంఘం నాయకులు,మహిళలు తీవ్రంగా స్పందించారు. ఈ సందర్భంగా మంగళవారం నిర్వహించిన కొవ్వొత్తులతో నిరసన తెలుపుతూ, ?నిందితులను తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని, బాధిత కుటుంబానికి ప్రభుత్వ పరంగా తగిన నష్టపరిహారం అందించి ఆదుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. కుల వివక్షను అరికట్టి, ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా చూడాలని వారు కోరుతున్నారు.



## నూతన వధూవరులకు ఆర్థిక సహాయం అందజేత..

**ముత్తారం ఫిబ్రవరి 25(జనంసాక్షి)**

ముత్తారం మండలం ఓడేడ్ గ్రామానికి చెందిన రవీందర్ కుమార్తె వివాహ వేడుకలో స్థానిక సర్పంచ్ పోతిపెద్ది కవిత కిషన్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.బుధవారం రవీందర్ కుమార్తె దంపతుల వివాహానికి పదివేల 16 రూపాయలను ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దాసరి ప్రశాంత్,బొమ్మిడి మల్లేష్,శేరు స్వామి,ఎర్రబెల్లి పాపారావు,దాసరి రవి గౌడ్,సదానందం, బిక్కినేని సుధాకర్రావు, ఐలాపురం కుమారస్వామి,తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కుట్టు మిషన్ కేంద్రాన్ని ప్రారంభించిన సర్పంచ్..

ముత్తారం ఫిబ్రవరి 25(జనంసాక్షి

)ముత్తారం మండలం మచ్చుపేట గ్రామంలో ఏఎల్ ఈ ఏ పి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళలకు ఉచిత కుట్టు మిషన్ కేంద్రాన్ని బుధవారం స్థానిక సర్పంచ్ చిలువేరి జ్యోతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ మహిళలు సొంతంగా ఉపాధి పొందేలా నైపుణ్యాభివృద్ధిని పెంపొందించడం ద్వారా వారిని ఆర్థికంగా బలోపేతం చేయడనికి.ఈ కేంద్రంలో మహిళలకు నిపుణుల ద్వారా కుట్టు మిషన్ లో శిక్షణ ఇస్తారు.శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలు స్వయం ఉపాధిని పొందేందుకు ఈ కేంద్రం తోడ్పడుతుంది అని అన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన సర్పంచ్ చిలువేరి జ్యోతి లక్ష్మణ్ దంపతులను శాలవలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దొంతుల రాకేష్,వార్డ్ మెంబర్స్ కోమల్లా సంధ్య,కలవెన దేవరాజ్,బందరపు సాగర్,దుండే జ్యోతి రాణి,సి ఏ కోమలత,వి ఓ రమాదేవి,ఆకుల స్రవంతి సతీష్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# కార్మికుల సంక్షేమానికి మౌలిక సదుపాయాలు కల్పించాలి

**బీఎంఎస్ ఆర్‌జీ-1 ఉపాధ్యక్షులు కర్రావుల మహేష్**



**గోదావరిఖని, జనంసాక్షి :**
సింగరేణి ఆర్‌జీ-1 జనరల్ మేనేజర్,డిప్యూటీ జనరల్ మేనేజర్ (సివిల్)ను కలిసి సింగరేణి కార్మికుల సంక్షేమం..మౌలిక సదుపాయాలు కల్పించాలని బీఎంఎస్ ఆర్‌జీ-1 ఉపాధ్యక్షులు కర్రావుల మహేష్ తెలిపారు.సింగరేణి ఆర్‌జీ-1అధికారులకు వినతీపత్రాన్ని బుధవారం అందించారు. సుదీర్ఘంగా చర్చించి ఆర్‌జీ-1 ఏరియా వర్క్‌షాప్‌లోని ఇంటర్నల్ రోడ్స్ నూతనంగా నిర్మాణం చేయడానికి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు.కార్మికుల సంక్షేమాన్ని, శ్రేయస్సుకు కోట్లాది రూపాయలు ఖర్చు పెడుతున్నామని చెప్పిన సింగరేణి యాజమాన్యం రోడ్ల నిర్మాణం, లైటింగ్ వ్యవస్థ ఏర్పాటు చేయలేదని, వెంటనే చేయడానికి చర్యలు తీసుకోవాలన్నారు. కార్మికుల సంక్షేమానికి ఖర్చు పెట్టవలసిన నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.రోడ్డు ఇరువైపులా రక్షణ వ్యవస్థ పరికరాలు ఏర్పాటు చేయాలని..వాహనాల రాకపోకలకు..దుమ్ముధూళితో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు.రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరగా జనరల్ మేనేజర్ సానుకూలంగా స్పందించి వెంటనే చర్యలు చేపట్టాలని సివిల్ డిప్యూటీ జనరల్ మేనేజర్ వరప్రసాద్‌ను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మెడ రామ్మూర్తి జాయింట్ సెక్రెటరీ, పిట్ సెక్రెటేరిలు పల్లే శ్రీనివాస్ తాట్ల లక్ష్మయ్య, నాయకులు రమేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

# మహిళల భద్రతకు షీ-టీమ్స్

## బ్రాహ్మణపల్లిలో అవగాహన సదస్సు..



గోదావరిఖని, జనంసాక్షి :
రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు, షీ టీమ్ ఇంచార్జ్ ఎస్ఐ లావణ్య ఆధ్వర్యంలో పెద్దపెల్లి మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలో వార్డ్ మెంబర్లకు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమంలో షీ టీమ్ అవగాహన సదస్సు నిర్వహించారు.షీ టీమ్ సభ్యురాలు స్నేహలత మహిళల భద్రత, ఆన్‌లైన్ మోసాలు, యాంటీ డ్రగ్స్ మరియు సైబర్ క్రైమ్స్‌పై అవగాహన కల్పించారు. మహిళల రక్షణ కోసం బస్ స్టాండ్‌లు, ప్రధాన చౌరస్తాలు, కాలేజీల వద్ద షీ టీమ్ నిరంతరం అందుబాటులో ఉంటుందని తెలిపారు.వేధింపులకు గురైతే 6303923700 నంబర్‌కు భయపడకుండా ఫోన్ చేయాలని, ఫిర్యాదుదారుల వివరాలు గోప్యంగా ఉంచుతామని స్పష్టం చేశారు. ఆన్‌లైన్ మోసాలకు గురైతే 1930 హెల్ప్‌లైన్‌కు సమాచారం ఇవ్వాలని,అత్యవసర పరిస్థితుల్లో 100 నంబర్‌కు డయల్ చేయాలని సూచించారు.తల్లిదండ్రులు పిల్లలపై పర్యవేక్షణ కలిగి ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో షీ టీమ్ సభ్యులు మౌనిక, సురేష్, కాపులపల్లి పంచాయతీ కార్యదర్శి అంజత్ పాషా, బ్రాహ్మణపల్లి సర్పంచ్ రోజా రాణి, తురకల మద్దికుంట పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్ మరియు వార్డ్ మెంబర్లు పాల్గొన్నారు.




# ఉద్యమకారుల తరుపున హైకోర్టుకు ధన్యవాదాలు

- సీఎం రేవంత్ ఇచ్చిన హామీలు అమలు చేయాలి
- తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉద్ఘాటన

**గోదావరిఖని, జనంసాక్షి :**
తెలంగాణ ఉద్యమకారుల ఫోరం తరుపున తెలంగాణ హైకోర్టుకు ధన్యవాదాలు తెలుపుతున్నామని తెలంగాణ ఉద్యమకారులు తెలిపారు.గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.ఎన్నికల సమయంలో రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం, పెన్షన్, బస్‌పాస్ తదితరవి ఇస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు.ఈ విషయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ సైతం చొరవ తీసుకోవాలని సూచించారు.14 సంవత్సరాలు తెలంగాణ ఉద్యమంలో పనిచేశామన్నారు.తెలంగాణ వచ్చిన 9 సంవత్సరాలలో కేసీఆర్ ప్రభుత్వం ఉద్యమకారులను మరిచిందన్నారు.తెలంగాణ రాకముందు కేసీఆర్ అనేక హామీలు ఇచ్చారని, వచ్చిన తరువాత మరిచిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రస్తుత ముఖ్యంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు తెలంగాణ ఉద్యమకారులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు.ఈ విలేకరుల సమావేశంలో తెలంగాణ ఉద్యమ ఫోరం నాయకులు పిడుగు కృష్ణ, శ్రీనివాస్, తోడేటి శంకర్‌గౌడ్, అనుముల కళావతి, పర్స స్వామి తదితరులు పాల్గొన్నారు.

# సీట్ బెల్ట్ ప్రాణాలకు రక్షణ

**సురక్షిత ప్రయాణం..ప్రజల భద్రత పోలీస్ ప్రాధాన్యం**

**గోదావరిఖని వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి**

**గోదావరిఖని, జనంసాక్షి :**
రోడ్డు ప్రమాదాలను నిర్మూలించాలనే లక్ష్యంతో నిర్వహిస్తున్న 'అరైవ్-అలైవ్' రెండో విడత కార్యక్రమంలో భాగంగా గోదావరిఖని వన్‌టౌన్ పోలీసులు ప్రత్యేక సీట్‌బెల్ట్ తనిఖీ డ్రైవ్ నిర్వహించారు.గోదావరిఖని వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో ఎస్ఐ రమేష్, సిబ్బంది తో కలిసి గాంధీచౌరస్తా, కార్‌టాక్సీ అడ్డా ప్రాంతాలలో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా సీట్‌బెల్ట్ లేకుండా వాహనాలు నడుపుతున్న డ్రైవర్లను గుర్తించి,వారికి చట్టపరమైన చర్యలతో పాటు అవగాహన కల్పించారు.'సీట్ బెల్ట్ ధరించడం పోలీసుల కోసం కాదు, స్వీయ భద్రత కోసం.రోడ్డు ప్రమాదాలలో సీట్‌బెల్ట్ ధరించకపోవడం వల్లే ఎక్కువ ప్రాణనష్టం జరుగుతోంది.ప్రతి ఫోర్‌వీలర్ డ్రైవర్ డ్రైవింగ్ సమయంలో తప్పనిసరిగా సీట్‌బెల్ట్ ధరించాలి. రోడ్డు భద్రత నియమాలను కచ్చితంగా పాటించడం ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చని,ప్రతి వాహనదారుడు బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని సీఐ సూచించారు.

# జీడీకే.11వ గనిలో ప్రమాదం కార్మికుడికి గాయాలు

- సింగరేణి ఏరియా హాస్పిటల్‌కు తరలించిన యాజమాన్యం
- మెరుగైన వైద్యానికి హైదరాబాద్ తరలింపు
- కార్మికున్ని పరామర్శించిన ఏఐటీయూసీ ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్



**గోదావరిఖని, జనంసాక్షి :**
సింగరేణి ఆర్‌జీ-వన్ ఏరియాలోని జీడీకే.11వ గనిలో బుధవారం తెల్లవారుజామున ప్రమాదం చోటుచేసుకుంది .ప్రమాదంలో కోల్‌కట్టర్ కార్మికుడు ఐలయ్యకు తీవ్ర గాయాలయ్యాయి.గనిలో బ్లాస్టింగ్ అనంతరం చెటాయి చేస్తుండగా సైడ్‌పాల్ కూలడంతో కార్మికుని నడుం, కుడికాలుపై బొగ్గు పెళ్లలుపడి తీవ్ర గాయాలయ్యాయి. గాయాలైన కార్మికున్ని గోదావరిఖని సింగరేణి ఏరియా హాస్పిటల్‌కు సింగరేణి ఆర్‌జీ-1 యాజమాన్యం తరలించారు.విషయం తెలిసిన వెంటనే గుర్తింపు సంఘం (ఏఐటియుసి) ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్, జిఎం కమిటి మెంబర్ సిద్దమల్ల రాజు, గని పిట్ సెక్రటరీ నాయిని శంకర్, అసిస్టెంట్ పిట్ సెక్రెటరీ గొడిశల నరేష్, కండకేర్తి శేఖర్, గోషిక శ్రీనివాస్ ఏరియా హాస్పిటల్‌లో గాయపడిన కార్మికుడిని పరామర్శించారు.మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ కార్పొరేట్ హాస్పిటల్‌కు రెఫర్ చేయాలని వారు ఏరియా హాస్పిటల్ డాక్టర్‌లను కోరారు.కార్మికున్ని హైదరాబాద్ హాస్పిటల్‌కు పంపించారు.



# ఇంటర్ పరీక్ష కేంద్రాలను పరిశీలించిన అధికారులు

**ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 25,(జనంసాక్షి) :**
ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, గొల్లపల్లిలోని రాచర్ల జూనియర్ కళాశాలలో బుధవారం ప్రారంభమైన ఇంటర్మీడియట్ పరీక్షలను, కేంద్రాల పరిసరా ప్రాంతాలను తహాశీల్దార్ సుజాత, ఎస్ఐ రాహుల్ రెడ్డిలు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు నేటి నుండి మార్చి 18 వరకు రాచర్ల జూనియర్ కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు నిర్వహించబడుతున్నాయన్నారు. పరీక్షా కేంద్రాల చుట్టూ 200 మీటర్ల పరిధిలో నిషేదాజ్ఞలు అమల్లో ఉంటాయాని, ఐదుగురు అంతకంటే ఎక్కువ మంది గుంపుగా చేరడం నిషేధమన్నారు. తల్లిదండ్రులు, కోచింగ్ సెంటర్ ప్రతినిధులు, ఇతర అనధికార వ్యక్తులు అక్కడ తిరగరాదని, లౌడ్ స్పీకర్లు, సౌండ్ సిస్టమ్‌లు, శబ్దం కలిగించే పరికరాల వినియోగం చేయరాదన్నారు. ఫోటో కాపీ, జిరాక్స్ షాపులు, ఇంటర్నెట్ సెంటర్లు, మొబైల్ ద్వారా పరీక్షలకు సహాయం చేసే కార్యాకలాపాలు పరీక్ష సమయాల్లో మూసివేయాలన్నారు. పై ఆదేశాలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ప్రజలు సహకరించి పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీసు శాఖకు తోడ్పడవలసిందిగా కోరారు.

# ఎల్లారెడ్డిపేట, బొప్పాపూర్ గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభం

**ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 25,(జనంసాక్షి) :**
ఎల్లారెడ్డిపేట మండలంలోని ఎల్లారెడ్డిపేట, బొప్పాపూర్ గ్రామాలలో బుధవారం ప్రభుత్వం మంజూరు చేసిన లబ్దిదారులు నిర్మించుకున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు ఇంటి గృహ ప్రవేశాలను మార్కెట్ కమిటి చైర్మన్ షేక్ సాబేర బేగం గౌస్‌తో, తహశీల్దార్ సుజాత, ఎంపిడివో సత్తయ్యలు లబ్దిదారులతో కలిసి ప్రారంభించారు. ఇందిరమ్మ లబ్దిదారులందరికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకొని ఇండ్లు లేని నిరుపేదలకు మొదటి విడత ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయగా లబ్దిదారులు ఇండ్లు కట్టుకొని గృహ ప్రవేశాలు చేసుకోవడం సంతోషాకరమన్నారు. త్వరలో రెండవ విడత కూడ మంజూరు అవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎల్లారెడ్డిపేట, బొప్పాపూర్ సర్పంచ్‌లు ఎలగందుల నర్సింలు, ఇల్లందుల గీతాంజలి, ఉపసర్పంచ్‌లు బందరపు బాల్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి,



నారాయణపూర్, హరిదాస్‌నగర్ సర్పంచ్‌లు మాజీ సింగిల్ విండో అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి, గ్రామ కార్యదర్శి ప్రవీణ్, దొమ్మాటి నర్సయ్య, చిర్రం నాగరాజు, రాజన్నపేట సర్పంచ్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్, జిల్లా కార్యదర్శి వంగ గిరిధర్ రెడ్డి, టౌన్ అధ్యక్షులు చెన్ని బాబు, ఏఎంసి డైరెక్టర్లు మెండె శ్రీనివాస్, నాయకులు గుర్రాల రాజిరెడ్డి, పందిర్ల శ్రీనివాస్, బాలరాజు, వెంకటేష్ గౌడ్, గుర్రపు రాములు, బుచ్చి గౌడ్, కొండాపురం శ్రీనివాస్, షకీల్‌లు పాల్గొన్నారు.